1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 25 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 26 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 25 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 26 January 2026 PAGES : 8 PRICE : 3/-


## అనంతపురం ప్రజల శ్రమకు మోదీ అభినందనలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 25)

ఆంధ్రప్రదేశ్‌లోని కరవు ప్రాంతమైన అనంతపురం లో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కోవడానికి అక్కడి ప్రజలు చేపడుతున్న చర్యలను ప్రధాని మోదీ ప్రశంసించారు. అక్కడ వర్షపాతం సరిగా లేకపోవడం వల్ల స్థానికులు తీవ్ర నీటి కోరతను ఎదుర్కొంటారని మోదీ అన్నారు. ఆ సమస్యను పరిష్కరించడానికి అక్కడి ప్రజలు స్వయంగా జలాశయాలను పునరుద్ధరించడానికి ముందుకు వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో ఇప్పటి వరకు 10కి పైగా జలాశయాలను పునరుద్ధరించారని.. 7 వేలకు పైగా చెట్లను నాటారని పేర్కొన్నారు. ఆదివారం మన్‌కీ బాత్ 130వ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ప్రస్తావించారు.

**మన ఉత్పత్తుల నాణ్యత అత్యుత్తమంగా ఉండాలి..**

భారతీయ పరిశ్రమలు, స్టార్టప్‌లు తమ వస్తువుల తయారీలో నాణ్యతపై దృష్టి సారించాలని ప్రధాని పేర్కొన్నారు. నాణ్యతను ఒక బెంచ్‌మార్క్‌లా చేసేందుకు సంకల్పించాలని పిలుపునిచ్చారు. భారతీయ ఉత్పత్తులు టాప్ క్వాలిటీకి పర్యాయపదంగా మారాలని సూచించారు. లోపాలు లేని వస్తువులను తయారు చేయాలని పరిశ్రమలను కోరారు. వస్త్రాలు, టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ప్యాకేజింగ్.. ఇలా మనం తయారు చేసే ఏ వస్తువైనా ఉత్తమంగా ఉండేలా చూడాలన్నారు. యువతకు అన్ని రంగాల్లో ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ప్రపంచ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటోందన్నారు. భారత్‌లో పెద్ద సంఖ్యలో స్టార్టప్‌లతో లక్షలమంది యువతకు ఉద్యోగావకాశాలు వస్తున్నాయన్నారు. -మిగతా 2లో

## అమెరికా దాడి భయం.. బంకర్‌లోకి ఇరాన్ సుప్రీం లీడర్..

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 25)



అమెరికా దాడి చేస్తుందనే భయాలు ఇరాన్ ను చుట్టుముట్టాయి. దీంతో దేశాధినేత రక్షణ కోసం అధికారులు చర్యలు ప్రారంభించారు. అందులో భాగంగా ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ని అధికారులు టెహ్రాన్‌లోని సురక్షితమైన బంకర్‌కు తరలించినట్లు సమాచారం. అమెరికా దాడి చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సీనియర్ మిలిటరీ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో అత్యంత సురక్షితమైన బంకర్?లో ఖమేనీ ఆశ్రయం -మిగతా 2లో

## ఏపీలో ఆ భూములకు మార్కెట్ ధరలు పెంపు.. ఫిబ్రవరి 1 నుంచి అమలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 25)

రూ.11,221 కోట్ల ఆదాయాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఏపీలోని పట్టణ ప్రాంతాల్లో భూముల మార్కెట్ విలువలను పెంచుతూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు భూముల విలువలను 10 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ధరలు రాబోయే ఫిబ్రవరి 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడంతో పాటు అధికారిక విలువకు, వాస్తవ మార్కెట్ విలువకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే లక్ష్యంగా -మిగతా 2లో

# పాసు పుస్తకాలపై ఫొటోలకు రూ.700 కోట్లా

- అన్నక్యాంటీన్లు తీసేశారు.. శ్రీవారి ప్రసాదాన్నీ కల్తీ చేశారు
- జగన్‌ను ఉద్దేశించి సీఎం చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు
- కూటమి ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ విద్యుత్తు ఛార్జీలు పెంచదు
- నగరి స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర సభలో ముఖ్యమంత్రి స్పష్టీకరణ
- నగరిలో స్టాల్స్‌వద్ద మహిళలతో మాట్లాడుతున్న చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 25)

ఈనాడు, చిత్తూరు: గత పాలకుడు (జగన్) ల్యాండ్ టైటిలింగ్ చట్టంతో ప్రజల భూములు కొట్టేయాలని చూశారని.. రూ.700 కోట్లతో రీసర్వే జరిపి పట్టాదారు పాసుపుస్తకాలపై ఆయన ఫొటో వేసుకున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. అందుకే ఎన్నికలకు ముందు కర్నూలులో పట్టాదారు పాసుపుస్తకాన్ని కాల్చేశానన్నారు. తన 48 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి వ్యక్తిని చూడలేదని ధ్వజమెత్తారు. 'నిన్న ఆయన (జగన్) సమావేశం నిర్వహించారు. నేను చేతకాని వాడినట, నాకేం తెలియదంట. ఇప్పుడు ఆయనతో పోటీ పడలేకపోతున్నానన్నారు. అన్నక్యాంటీన్లు రద్దుచేశారు. ల్యాండ్, మైన్, వైన్, శాండ్.. అన్నింటినీ దోచేశారు. ఇలాంటి చెత్త పనులు చేయడంలో మీతో పోటీపడాలా' అని వైకాపా అధినేత జగన్‌ను ఉద్దేశించి చంద్రబాబు ఘాటు వ్యాఖ్యలు చేశారు. చిత్తూరు జిల్లా నగరిలోని ప్రభుత్వ డిగ్రీకళాశాల మైదానంలో శనివారం 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమానికి -మిగతా 2లో

## అమరావతిలో జ్యోతిరావు ఫులే స్మృతివనం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 25)

అమరావతిలో మహాత్మా జ్యోతిరావు ఫులే స్మృతివనం నిర్మించనున్నట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత వెల్లడించారు. ఈ ఏప్రిల్? 11న ఫులే ద్విశత జయంతిని పురస్కరించుకుని సీఎం చంద్రబాబు చేతుల మీదుగా స్మృతివనం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఫులే జయంతిని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు.



విజయవాడలోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల నేతలతో సవిత శనివారం సమావేశమయ్యారు. బీసీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను సవిత వివరించారు. సంఘాల వారీగా అభిప్రాయాలు తెలుసుకున్నారు.

"పాలనలో మహిళలు, బీసీల్ని భాగస్వాములు చేసిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన -మిగతా 2లో

## చట్టబద్ధపాలన ప్రధాన కాపలాదారు హైకోర్టే


(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 25)

న్యాయపాలనలోని వ్యవస్థాగత వైఫల్యాలపై హైకోర్టులు అప్రమత్తంగా ఉండటంతో పాటు క్రియాశీలంగానూ వ్యవహరించాల్సిన అవసరం ఉందని భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. చట్టబద్ధపాలన ప్రధాన కాపలాదారులు హైకోర్టులేనని తెలిపారు.



ముంబయిలో ఫాలి నారిమన్‌స్మారకోపన్యాసం కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. న్యాయం పొందడమనేది క్రియాశూన్యమైన హక్కు కాదు.. రాజ్యం వాగ్దానం చేసిన సేవగా ప్రతి ఒక్కరూ భావించేలా చేయడమే కోర్టుల లక్ష్యం కావాలని తెలిపారు. న్యాయం ఆలస్యం కావడమంటే న్యాయాన్ని తిరస్కరించడమే కాదు...దానిని ధ్వంసం చేయడం కూడా అని జస్టిస్ సూర్యకాంత్ అభిప్రాయపడ్డారు. -మిగతా 2లో

## కెనడాపై 100 శాతం టారిఫ్ లు... ట్రంప్ వార్నింగ్



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 25)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా ప్రధాని మార్క్ కార్నీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. చైనాతో వాణిజ్య ఒప్పందం దిశగా ముందుకు వెళ్తే కెనడాపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా కెనడా నుంచి అమెరికా దిగుమతి చేసుకునే అన్ని వస్తువులపై 100 శాతం సుంకాలు విధిస్తామని స్పష్టం చేశారు. అదే సమయంలో కెనడాను చైనా సజీవంగా మింగేస్తుందని, ఆ దేశ జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. కెనడాను ప్రధాని మార్క్ కార్నీ ఒక 'డ్రాప్ ఆఫ్ పోర్ట్'గా (అదనపు సుంకాలను తప్పించుకునే కేంద్రం) భావిస్తే అది తప్పిదమే అవుతుందన్నారు. ఒకవేళ చైనాతో కెనడా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంటే, కెనడా నుంచి అమెరికాకు వచ్చే దిగుమతులపై 100 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు.

చైనా కెనడాను మింగేయడమే కాకుండా, వ్యాపారాలను, సామాజిక నిర్మాణాన్ని, జీవన విధానాన్ని పూర్తిగా నాశనం చేస్తుందని ట్రంప్ హెచ్చరించారు. ఇదిలా ఉండగా, చైనాతో కొత్త వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు కెనడా ప్రధాని కార్నీ ఇటీవల ప్రకటించారు. ఈ ఒప్పందం ద్వారా కెనడియన్ కార్మికులు, వ్యాపారులకు లాభం చేకూరుతుందని తెలిపారు. కెనడా ఆహార ఉత్పత్తులపై చైనా విధిస్తున్న తక్కువ సుంకాలకు ప్రతిగా, చైనా ఎలక్ట్రిక్ కార్లపై కెనడా విధించిన 100 శాతం సుంకాలను తగ్గించేందుకు -మిగతా 2లో

## పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు.. 27న అఖిలపక్ష భేటీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 25)

పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో వివిధ అంశాలు చర్చించడానికి ప్రభుత్వం 27న అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించనుంది. సభలో చర్చనీయాంశాలు, ఇతర విషయాలను దీనిలో చర్చించనున్నారు. ఉభయసభల సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసే ప్రసంగంతో -మిగతా 2లో

## కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం.. ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

**పార్లమెంటు బడ్జెట్ సమావేశాలపై టీడీపీ ఎంపీలతో సీఎం చంద్రబాబు భేటీ**

**ఏపీకి అత్యధిక నిధులు రాబట్టాలని ఎంపీలకు స్పష్టమైన ఆదేశం**

**అమరావతికి రెండో విడత నిధులు, పోలవరం పూర్తికి సహకారం కోరాలని సూచన**

**విశాఖ రైల్వే జోన్, వెనుకబడిన జిల్లాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని పిలుపు**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 25)

త్వరలో జరగనున్న పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ ఎంపీలకు కీలక దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని ఎంపీలకు ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. ముఖ్యంగా అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం, విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "ఇప్పటికే అమరావతికి రూ.15 వేల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. రెండో విడతలో కూడా ఇదే తరహా సాయం కోరుతున్నాం" అని పేర్కొన్నారు. అలాగే, "పోలవరం ప్రాజెక్టును -మిగతా 2లో

# మందా సాల్మన్ పెద్దకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే తాటిపర్తి





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 25)

పిన్నెల్లి గ్రామానికి చెందిన స్వర్గీయ మందా సాల్మన్ పెద్దకర్మ కార్యక్రమంలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే తాటిపర్తి మాట్లాడుతూ మందా సాల్మన్ గురజాల నియోజకవర్గం పిన్నెల్లి గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఆయన మీద ఈ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామ బహిష్కరణ విధించటం జరిగింది. దాదాపుగ 18 నెలలు గ్రామం నుండి బయటే ఉండటం జరిగింది. సంక్రాంతి పండుగ అంటే అందరూ వారి వారి కుటుంబాలతో కలిసి చాలా సంతోషంగా జరుపుకునేటువంటి పండుగ. అయితే అదే పండుగ రోజున మందా సాల్మన్‌ని పొట్టన పెట్టుకుంది ఈ కూటమి ప్రభుత్వం. దీనిని ఖచ్చితంగా ప్రభుత్వ హత్యగానే పరిగణించాలి. ఎవరైతే పోలీసులు ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఉన్నారో అటువంటి పోలీసులుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను. మేమంతా మందా సాల్మన్ కుటుంబానికి అండగా ఉంటాం. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మందా సాల్మన్ కుటుంబానికి అండగా ఉంటుందని మా నాయకుడు జగన్ అన్న భరోసా ఇవ్వటం జరిగింది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ముసలరెడ్డి, మండల నాయకులు భూమిరెడ్డి సుబ్బారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఎన్‌లో ఓటరు దినోత్సవం పై అవగాహన సదస్సు






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)

స్థానిక ముంగమూరు రోడ్‌లోని ఎస్ఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకంలో భాగంగా ఘనంగా ఓటర్ దినోత్సవంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ కమ్ ప్రిన్సిపల్ వై సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా వహించారు ఆయన మాట్లాడుతూ మనది ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం అని, ప్రజాస్వామ్యం ఓటు అనే పునాది పై ఆధారపడి ఉంటుందని, దానిని పరిరక్షికోవల్సినటువంటి అవసరం మన అందరి మీద ఆధారపడి ఉంటుందని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు యొక్క ప్రాధాన్యత గురించి వివరించి, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండ ప్రజాస్వామ్య పరిరక్షణ కు విద్యార్థులు పాటు పడాలని సూచించారు. అనంతరం చీూ వాలంటీర్లచే ఓటు హక్కు పై ప్రతిజ్ఞ, ఓటు హక్కు పై అవగాహన ర్యాలీ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీప్ ప్రోగ్రాం అధికారులు టీ రాజేంద్రబాబు, బి శ్యామల, పి నీలిమ, వైస్ ప్రిన్సిపల్ టి రాజశేఖరరెడ్డి, అధ్యాపకులు పూర్ణచంద్రరావు, చిరంజీవి, రాజకుమార్, రాయుడు, నవీన్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

# పాసు పుస్తకాలపై ఫొటోలకు రూ.700 కోట్లా

సీఎం చంద్రబాబు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఘనవ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులకు ఆయన ఇక్కడి నుంచి శంకుస్థాపన చేశారు. హరిత రాయబారులు రాజేంద్రన్, మురుగమ్మ, నారాయణమ్మ, పార్వతి, నాగరాజులను సన్మానించారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. షెడ్యూల్?లో ఉన్న నగరి ప్రాంతీయాసుపత్రి పర్యటనను సీఎం రద్దు చేసుకున్నారు.

**రెండేళ్లలో నా రాజకీయ ప్రస్థానానికి 50 ఏళ్లు**

'2028 నాటికి నా రాజకీయ ప్రస్థానానికి 50 ఏళ్లు. నేను తరచూ దావోస్? వెళ్లి రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకొస్తున్నా. 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25% మనకే వచ్చాయి. త్వరలో ఏఐ డాక్టర్? వస్తాడు. సంజీవని ప్రాజెక్టుతో మీ ఆరోగ్యాన్ని కాపాడతా. 20 లక్షల ఎకరాల్లో ప్రకృతిసేద్యం చేస్తున్న రాష్ట్రం మనది ఒక్కటే' అని ముఖ్యమంత్రి తెలిపారు.

**ఎక్కువ సంతానముంటేనే ఎన్నికల్లో పోటీ**

'దేశవ్యాప్తంగా భూగర్భజలాల నాణ్యత గురించి ఓ నివేదిక వచ్చింది. రాష్ట్రంలో ఉన్న భూముల్లో 9.8% లవణీయత, 8.99% ఫ్లోరైడ్, 24% నైట్రోజన్ ఉన్నాయి. యూరియా, రసాయన ఎరువులతోనే ఈ పరిస్థితి వచ్చింది. దీన్ని అరికట్టేందుకు ఓ పాలసీ తెస్తా. జనాభా పెరుగుదలకు మరో పాలసీ అమలుచేస్తా. గతంలో ఇద్దరి కంటే ఎక్కువమంది పిల్లలుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయలేరనే నిబంధన తెచ్చా. ఇప్పుడు ఒకరి కంటే ఎక్కువమంది పిల్లలుంటేనే ఎన్నికల్లో పోటీచేసే పరిస్థితి ఉంటుంది' అని సీఎం చంద్రబాబు తెలిపారు.

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సీఎం చంద్రబాబు

**ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాజధాని ఆగదు**

'అమరావతిపై జగన్ మూడు ముక్కలాట ఆడారు. ఇప్పుడు అడ్డుకుంటామని అంటున్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాజధాని ఆగదు. గతంలో రూ.32వేల కోట్ల మేర విద్యుత్తు భారాన్ని మోపారు. రూ.1.20 లక్షల కోట్ల అప్పుచేశారు. గతంలో విధించిన రూ.4,600 కోట్ల ట్రూఅప్ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తోంది. ఇప్పటికే యూనిట్?కు 39 పైసలు తగ్గించాం. కూటమి ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ విద్యుత్తు ఛార్జీలు పెంచదు. ఇప్పుడు రాష్ట్రంలో గంజాయి సాగు లేదు. ఈగల్?తో ఉక్కుపాదం మోపుతున్నాం. ప్రభుత్వోద్యోగులకు పెట్టిన రూ.25వేల కోట్ల బకాయిలను విడతలవారీగా చెల్లిస్తున్నాం' అని చంద్రబాబు పేర్కొన్నారు.

**స్వచ్ఛాంధ్ర జీవనవిధానంలో భాగం కావాలి**

'స్వచ్ఛాంధ్ర మన జీవనవిధానం కావాలి. ప్రతి మూడో శనివారం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొనాలి. వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు అన్నీ వస్తే ప్రజలకు డంపింగ్ యార్డుల సమస్య ఉండదు. 2026 మార్చి నాటికి 10 లక్షల కుటుంబాలు సేంద్రియ వ్యర్థాల నిర్వహణను పాటించేలా ప్రోత్సహిస్తా. పంచాయతీరాజ్ శాఖమంత్రిగా పవన్‌కల్యాణ్ ఉన్నారు. నాలుగేళ్లలో 26వేల కిలోమీటర్ల డ్రెయిన్లను నిర్మిస్తాం. ప్రపంచస్థాయి ప్రమాణాలతో రోడ్లు, నౌకాశ్రయాలు, విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తాం' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బంగారు కుటుంబాలైన ధనలక్ష్మి, గణేష్‌లను దత్తత తీసుకోవడానికి ముందుకొచ్చిన ధనంజయరాజు, సాయికుమార్?లను సీఎం ఈ సందర్భంగా అభినందించారు. డిగ్రీ చదివి ట్రాక్టర్ డ్రైవర్‌గా ఉన్న గణేష్‌కు ఐటీ ఉద్యోగి సాయికుమార్ తన సంస్థలో సూపర్‌వైజర్‌గా ఉద్యోగం ఇవ్వడంతోపాటు కంపెనీలో భాగస్వామ్యం ఇస్తానని చెప్పడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మంత్రి రాంప్రసాద్?రెడ్డి, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడీ, చిత్తూరు ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గాలి భానుప్రకాశ్, థామస్, మురళీ మోహన్, బొజ్జల సుధీర్‌రెడ్డి, నెలవల విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న సీఎం చంద్రబాబు, చిత్రంలో నెలవల విజయశ్రీ, పులివర్తి నాని, పట్టాభి, గాలి భానుప్రకాశ్ నేను చేసిందే నాకు ఉపన్యసిస్తున్నారని చురకలు వ్యవసాయశాఖ అధికారులు సేంద్రియ వ్యవసాయం గురించి సీఎంకు వివరిస్తుండగా ఆయన కొన్ని ప్రశ్నలు అడగ్గా సరైన సమాధానం ఇవ్వలేదు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో కేంద్రం ఇచ్చిన నిధులు ఎక్కువగా ఎందుకు ఖర్చు చేయడంలేదని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్యకార్యదర్శి సురేష్?కుమార్?ను ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా పట్టాభిని ఉద్దేశించి.. మాటలకు పరిమితం కాకుండా అమలుపై దృష్టిసారించాలని, అప్పుడే సరైన నాయకులు అవుతారని సూచించారు. నేను చేసిందే నాకు ఉపన్యసిస్తున్నారంటూ చురకలు అంటించారు.

# పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు.. 27న అఖిలపక్ష భేటీ

పార్లమెంటు సమావేశాలు మొదలవుతాయి. ఆ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఫిబ్రవరి రెండు నుంచి నాలుగు వరకు చర్చ కొనసాగే అవకాశం ఉంది. ఫిబ్రవరి 13 వరకు తొలిదశ సమావేశాలు కొనసాగుతాయి. మళ్లీ మార్చి 9న మొదలై ఏప్రిల్ 2 వరకు జరుగుతాయి.

# అనంతపురం ప్రజల శ్రమకు మోదీ అభినందనలు

**మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శం**

మన కుటుంబ వ్యవస్థ ప్రపంచానికి ఆదర్శమని ప్రధాని పేర్కొన్నారు. మన కుటుంబ వ్యవస్థలను విదేశీయులు గౌరవిస్తారన్నారు. ప్రజల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్‌ను ఆదర్శంగా తీసుకొని యూఏఈ ప్రభుత్వం కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఆ దేశాధ్యక్షుడు పేర్కొన్నట్లు ప్రధాని వెల్లడించారు. 2026 సంవత్సరాన్ని యూఏఈ 'కుటుంబ సంవత్సరం'గా నిర్వహిస్తున్నట్లు అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్ తనకు చెప్పారన్నారు.

# అమెరికా దాడి భయం.. బంకర్‌లోకి ఇరాన్ సుప్రీం లీడర్..

పొందుతున్నట్లు తెలుస్తోంది. దీన్ని టెహ్రాన్‌లోని పలు సొరంగాలకు అనుసంధానం చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే సుప్రీం లీడర్ తన కార్యాలయ బాధ్యతలను చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి అప్పగించినట్లుగా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి. అయితే, ఈ వార్తలపై ఇరాన్ అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన లేదు. ఇరాన్‌లో పరిపాలనకు వ్యతిరేకంగా భారీ నిరసనలు చెలరేగాయి. ఈ క్రమంలో జరిగిన ఘర్షణల్లో వేల మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిపై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసనకారులకు హాని కలిగితే రంగంలోకి దిగుతామని హెచ్చరించారు. ఆ దేశంపై సైనిక చర్యకు కూడా సిద్ధమవగా.. చివరి నిమిషంలో రద్దు చేసుకున్నారు. అయితే, ఇటీవల భారీ సంఖ్యలో తమ యుద్ధ నౌకలు ఇరాన్‌వైపు కదులుతున్నాయని ఆయన ప్రకటించడం భయాందోళనకు దారి తీసింది.

# ఏపీలో ఆ భూములకు మార్కెట్ ధరలు పెంపు.. ఫిబ్రవరి 1 నుంచి అమలు

ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతేడాది ఫిబ్రవరిలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో భూముల విలువలను 5 నుంచి 10 శాతం వరకు సవరించారు. అయితే, ఈసారి పెంపును కేవలం పట్టణ ప్రాంతాలకే పరిమితం చేయడం గమనార్హం. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కొన్నిచోట్ల అశాస్త్రీయంగా ధరలు పెంచారనే విమర్శల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొన్ని ప్రాంతాల్లో ధరలను తగ్గించడం లేదా స్థిరంగా ఉంచడం చేసింది. తాజాగా మళ్లీ పట్టణ ప్రాంతాల్లో ధరలను సవరిస్తూ నిర్ణయం తీసుకుంది.

స్థానిక పరిస్థితులకు అనుగుణంగా జాయింట్ కలెక్టర్ నేతృత్వంలోని జిల్లా కమిటీలు ఈ విలువల సవరణను ఖరారు చేస్తాయి. ఆయా ప్రాంతాల్లో జరిగిన అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, రోడ్ల కనెక్టివిటీ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ పెంపు ఉంటుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సవరించిన ధరల వివరాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలు, రిజిస్ట్రేషన్ శాఖ వెబ్?సైట్?లో అందుబాటులో ఉంచుతారు.

# అమరావతిలో జ్యోతిరావు పులే స్మృతివనం

స్ఫూర్తితో చంద్రబాబు పాలన చేస్తున్నారు. బీసీల కుల వృత్తిదారులకు భరోసా ఇచ్చేలా ఆదరణ, ఆదరణ 2.0 అమలు చేశారు. త్వరలో రూ.1,000 కోట్లతో ఆదరణ 3.0 పథకాన్ని అమలు చేయనున్నాం. అమరావతిలో ఐదెకరాల్లో బీసీ స్టడీ సర్కిల్? ఏర్పాటు చేస్తాం. దీనికి జ్యోతిరావు పులే పేరు పెడతాం. అన్ని జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాలు నిర్మిస్తాం. బీసీ స్టడీ సర్కిళ్లు లేని జిల్లాల్లో కొత్తవి ఏర్పాటు చేస్తాం" అని సవిత వివరించారు. రాష్ట్రంలో కులగణనకు త్వరలో డెడికేషన్? కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డీఎన్టీ కులాలకు గుర్తింపు కార్డులు అందజేయాలని మంత్రిని బీసీ సంఘాల ప్రతినిధులు కోరారు. సమావేశంలో యరసాని నాగేశ్వరరావు, వై.నూకాలమ్మ, ఎల్?.వెంగళరావు, ఎ.ఆదిశేషు, వీరవల్లి శ్రీనివాసులు, బత్తుల రమణయ్య, పి.జయప్రకాశ్, ఎ.వరప్రసాద్? యాదవ్, బి.వెంకటరమణరాజు తదితరులు పాల్గొన్నారు.

# చట్టబద్ధపాలన ప్రధాన కాపలాదారు హైకోర్టే

ఆ తర్వాత బాంబే హైకోర్టు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలోనూ సీజేఐ ఉపన్యసించారు. న్యాయస్థానాల వెలుపలే వివాదాలను పరిష్కరించుకునే ప్రక్రియలు బలోపేతం కావాలని ఆకాంక్షించారు. 'ఎంత నైపుణ్యంతో వివాదాలపై తీర్పులు వెలువరించామన్నది కాదు..ఎంత తెలివిగా వాటిని పరిష్కరించామన్న దానిపైనే న్యాయవ్యవస్థ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. మధ్యవర్తిత్వం, రాజీ, సంప్రదింపులు మన సౌలభ్యం కోసం ఏర్పాటుచేసుకున్న ప్రత్యామ్నాయాలు కాదు..పరిక్వత చెందిన న్యాయవ్యవస్థకు అవి ఉపకరణలు' అని తెలిపారు. మధ్యవర్తిత్వ ప్రక్రియ... మానవ సంబంధాలను పరిరక్షించడంతో పాటు ఖర్చులను తగ్గించి, జాప్యాన్ని నివారిస్తుందన్నారు. ఎక్కడైతే న్యాయవ్యవస్థ శక్తియుక్తులు వాస్తవంగా అవసరమవుతాయో అక్కడ దృష్టిని కేంద్రీకరించేలా చేయటానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

# కెనడాపై 100 శాతం టారిఫ్ లు... ట్రంప్ వార్నింగ్

అంగీకరించామని కార్నీ వెల్లడించారు. అదేవిధంగా అమెరికా ప్రతిపాదించిన గోల్డెన్ డోమ్ రక్షణ వ్యవస్థ ప్రాజెక్టును కెనడా తిరస్కరించడంపై కూడా ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో కెనడా ప్రధాని కార్నీపై ట్రంప్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నట్లు తెలుస్తోంది.

# కేంద్ర బడ్జెట్‌పై టీడీపీ వ్యూహం.. ఏపీకి నిధులు రాబట్టాలని ఎంపీలకు చంద్రబాబు దిశానిర్దేశం

2027 కల్లా పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాము. ఆ దిశగా కేంద్రం కూడా సహకరించాలి" అని వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అధిక నిధులు కేటాయించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఎంపీలకు సూచించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఎంపీలందరూ చురుకుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సీఎం ఆదేశాలతో, బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ వాణిని బలంగా వినిపించేందుకు టీడీపీ ఎంపీలు సిద్ధమవుతున్నారు.

# యుఐ, యుఎక్స్ టెక్నాలజీ పై కిట్స్‌లో ప్రత్యేక శిక్షణ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 25)

కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ మార్కాపురం విద్యార్థులను భవిష్యత్ పరిశ్రమ అవసరాలకు సిద్ధంగా తీర్చిదిద్దే దిశగా మరో కీలక అడుగు వేసింది. నేటి ఐటీ పరిశ్రమలో వేగంగా అభివృద్ధి చెందుతున్న యుఐ, యుఎక్స్ టెక్నాలజీపై పరిశ్రమ ఆధారిత ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మారుతున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా విద్యార్థులను కేవలం అకడమిక్ పరిజ్ఞానంతోనే కాకుండా పరిశ్రమకు అవసరమైన ప్రాక్టికల్ నైపుణ్యాలతో సిద్ధం చేయడమే కిట్స్ ప్రధాన లక్ష్యం. ఈ తరహా శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్ కెరీర్‌కు బలమైన పునాది వేస్తాయి" అని తెలిపారు. ఈ శిక్షణలో సంస్థకు చెందిన పరిశ్రమ నిపుణులు రిసోర్స్ పర్సన్స్‌గా పాల్గొని విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ అందించారు. కార్యక్రమంలో కట్టింగ్-ఎడ్జ్ టెక్నాలజీలపై ప్రాయోగికంగా అవగాహన కల్పించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రంగనాయకులు మాట్లాడుతూ పరిశ్రమతో అనుసంధానమైన ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా ఉద్యోగ అవకాశాలకు దోహదపడతాయి అని పేర్కొన్నారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ యుఐ, యుఎక్స్ వంటి ఆధునిక టెక్నాలజీలపై ప్రత్యక్ష శిక్షణ పొందడం ద్వారా విద్యార్థులు గ్లోబల్ పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణంగా తమను తాము సిద్ధం చేసుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల లిట్రైనింగ్ హెడ్ డాక్టర్ మనోహర్, ఎం రామణారెడ్డి సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కట్టింగ్-ఎడ్జ్ టెక్నాలజీల పై ప్రత్యక్షంగా నేర్చుకునే అవకాశం కల్పించినందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి పరిశ్రమ ఆధారిత కార్యక్రమాలు తమ నైపుణ్యాలను పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడతాయన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఇలాంటి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని విద్యార్థులు ఆకాంక్షించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా నిర్వహించిన వాలెడిక్టరీ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌ను కృష్ణ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్, మార్కాపురం తరఫున ఘనంగా సన్మానించారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులను తీర్చిదిద్దే దిశగా ఇలాంటి పరిశ్రమ ఆధారిత కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు.




ప్రకాశం | మార్కాపురం | బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక
26.01.26    సోమవారం


# ట్రెండ్ సెట్టర్..... ఎమ్మెల్యే "సాంబన్న" ప్రేమే.... సేవే ఏలూరి బ్రాండ్



**ఎదురులేని తిరుగులేని జననేత**
**పర్చూరు ప్రగతి బాటసారి "సాంబన్న"**
**రైతన్నలకు ఆప్తుడు..నిరంతర సేవా సంపన్నుడు**
**ప్రభుత్వాన్ని ఒప్పించి బర్లీరైతులు ఆనందం నింపి**
**పేదల ఆరోగ్యానికి భరోసా సాంబన్న**
**సేవలతో ప్రతి గుండెలో చెరగని ముద్ర**
**అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా అడుగులు**
**యువతకు ఆదర్శం... వెన్నుతట్టి ప్రోత్సాహం**
**హ్యాట్రిక్ విజేతగా విజేతగా సరికొత్త చరిత్ర**
**రాజకీయాల్లో యువతకు రోల్ మోడల్**
**అభివృద్ధికి చిరునామా గా ఏలూరి**
**గ్రామ గ్రామాన జన్మదినోత్సవ వేడుకలకు సిద్ధం**

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జనవరి 25)**



రాజకీయాల్లో ఆయనో ట్రెండ్ సెట్టర్, పర్చూరు రాజకీయ దిశను మలుపుతిప్పిన యోధుడు... సేవా ... ప్రేమ...శాంతి...అభివృద్ధి, సంక్షేమం అనే ఆయుధాలను ప్రేమగా మలిచి ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న ప్రజానాయకుడు. ఆయనంటే ఓ నమ్మకం ఓ ధైర్యం ఓ విశ్వాసంతో ప్రజలంతా ఆప్యాయంగా సాంబన్న అనే పిలుచుకునేలా జన హృదయాలను తాకిన మేరు నగదీరుడు... సరికొత్త అందాలు పంథాలో సంక్షేమాన్ని ప్రజలకు చేరువేస్తూ తెలుగు రాజకీయాల్లో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలిచే పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం....

నియోజకవర్గం యువతకు ఆదర్శం, రైతులకు రక్షణదాత, పేదలకు ఆరోగ్య భరోసాఇలాంటి అనేక రకాల సేవలతో ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, తన జన్మదినోత్సవ వేడుకలను అభివృద్ధి విజయాలతో గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. పర్చూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఆయన సేవా పరిమితులు అంతులేనిలా ఉన్నాయి.

**పేదలకు ఆరోగ్య సంజీవని సీఎం సహాయ నిధి** పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి వ్యవస్థ ద్వారా చికిత్స పొందిన పేదలకు ఆర్థిక సహాయం అందించబడుతోంది. గతంలో వైద్య ఖర్చుల కోసం పేదలకు సహాయం అందక ఇబ్బందులు ఎదురవుతుంటే, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టిలో పెట్టుకుని ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేసారు. పర్చూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు 1490 మందికి రూ.12.52 కోట్ల ఆర్థిక సహాయం అందించబడింది. అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు ముందస్తుగా చెక్కులు అందించడం ద్వారా ప్రాణాలను రక్షించడం సాధ్యమవుతోంది.గ్రామాలకు కొత్త రూపం సీసీ రోడ్లు, డ్రైనేజీలు గత ప్రభుత్వంలో గ్రామాల్లో మట్టి కూడా వేయని పరిస్థితి ఏర్పడినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో 111 కిలోమీటర్ల సీసీ రోడ్లు, అంతర్గత డ్రైనేజీలతో 591 పనులు పూర్తి చేసింది. దీనికి రూ.72.25 కోట్ల వ్యయం జరిగింది. ఆర్ & బీ రహదారుల మరమ్మత్తులు వైసీపీ పాలనలో (తరువాయి 4లో...)

# వైభవోపేతంగా రథసప్తమి వేడుకలు

**వేలాదిగా పాల్గొన్న భక్తజనం**
**కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమాలు**
**ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన**
**మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి**
**ఉత్సవ విగ్రహాలతో మాడ వీధుల్లో ఊరేగింపుగా సాగిన వెండి రథం**
**పోటెత్తిన భక్తజనం....పటిష్ట బందోబస్తు నిర్వహించిన పోలీసులు**

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 25)



మార్కాపురం పట్టణంలో తిరుమల తిరుపతి తరహాలో రథసప్తమి వేడుకలు ఆదివారం అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ప్రసిద్ధిగాంచిన శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ఆ ధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు వేకువ జాము నుంచీ సూర్యవాహనంతో మొదలై...చంద్రవాహనంతో ముగియడం జరిగింది. సప్త వాహనాల్లో ఒకటైన వెండి రథోత్స వం వీక్షించేందుకు జనం వేలాదిగా తరలివచ్చారు. ఉత్సవాలను ఆలయ కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్లు బృందం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సప్త వాహనాల్లో రకరకాల అలంకరణలతో శ్రీదేవి భూదేవి సమేత శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఉత్సవంలోనూ రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించేలా కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు. మహిళా కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. చిన్నారుల ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ఈ వేడుకల్లో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రథసప్తమి వేడుకలు పట్టణంలో అంగరంగ వైభవంగా జరిగాయన్నారు. ఉదయం 5 గంటల నుంచి వేలాది మంది భక్తుల సమక్షంలో పలు కార్యక్రమాలు జరిగాయన్నారు. వెండి రథోత్సవంలో దాదాపు లక్ష మంది పాల్గొని ఉండచ్చని అంచనా వేస్తున్నామన్నారు. ఈ ప్రాంత రైతాంగం అంతా నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండాలని ఆ దేవ దేవుడిని కోరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి కృపతో మా పెద్దాయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పాటికే మార్కాపురం జిల్లా ఏర్పాటు అయ్యిందని, త్వరలో వెలుగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి ఈ ప్రాంత ప్రజలకు ప్రాజెక్టును అంకితం చేస్తామన్నారు. అందుకు ఆ చెన్నకేశవుడు తమకు పూర్తిగా అండగా నిలుస్తారని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ వేడుకల్లో వైసిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకటరాంబాబు కుటుంబీకులు కూడా పాల్గొని (తరువాయి 4లో...)

# జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకు రాష్ట్రస్థాయి అవార్డు

## అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను

## జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసిన కలెక్టర్ రాజాబాబు


**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 25)**




స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసినందుకు జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఉత్తమ ఎన్నికల నిర్వహణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రకాశం జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. ఈ విశిష్ట సాధనకు గుర్తింపుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (పదవీవిరమణ) అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్‌లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబుకు అవార్డును ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఎన్నికల యంత్రాంగం సమన్వయంతో చేసిన కృషి ఫలితంగానే ఈ ఘనత సాధ్యమైందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆయన పేర్కొన్నారు.





# వైభవోపేతంగా రథసప్తమి వేడుకలు










స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీశైలం ట్రస్టు బోర్డు చైర్మన్ రమేష్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథసప్తమి వేడుకలు తిలకించేందుకు విచ్చేసిన ప్రజలు, భక్తులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం అన్నదానాలు, సాయంత్రం అల్పాహారాలు అందించేందుకు దాతలు పోటీ పడ్డారు. వెండి రథం పై స్వామి వారి విగ్రహమూర్తులను అత్యంత వైభవంగా మాడ వీధుల్లో ఊరేగించారు. భక్తులు తండోపతండాలుగా హాజరై స్వామి వారి వెండి రథాన్ని లాగేందుకు పోటీ పడ్డారు. రథోత్సవం సందర్భంగా ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా పట్టణంలో విద్యుత్ సరఫరా ముందుగా నిలిపివేశారు. నాయుడు బజారు, పాత బస్టాండు, రాజాజీ వీధి, రథం బజారుల్లో ఎలాంటి వాహనాల రాకపోకలు సాగించకుండా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఆర్టీసి బస్సులను పాత బస్టాండు వైపు రాకుండా రూటు మార్చారు. ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటలనకు తావు లేకుండా డివిజన్‌లోని పోలీస్ అధికారులు, సిబ్బంది 350 మందికి పైగా బందోబస్తు నిర్వహించారు. ఉత్సవం నిర్వహించే ప్రధాన వీధుల్లో ఎలాంటి అపరిశుభ్రతకు తావులేకుండా మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు పర్యవేక్షణలో మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు శ్రమించారు. వేకువ జాము నుంచి రాత్రి వరకు జరిగిన రథ సప్తమి వేడుకలు తిరుమల తిరుపతిని తలపించాయి. ఈ వేడుకల్లో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, మార్కాపురం ఎఎంసి చైర్మన్ మాలపాటి వెంకట్‌రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, మాజీ జడ్పీటిసి సభ్యులు కందుల రామిరెడ్డి, యక్కలి కాశీ విశ్వనాథం, తాళ్ళపల్లి సత్యనారాయణ, వక్కలగడ్డ రాధికా మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.













## ట్రెండ్ సెట్టర్.....ఎమ్మెల్యే "సాంబన్న" ప్రేమే.... సేవే ఏలూరి బ్రాండ్



నాశనం అయిన ఆర్ అండ్ బి రోడ్లకు మోక్షం లభించిందంటూ రూ.29.25 కోట్లతో 40 చోట్ల కొత్త రహదారులు నిర్మించబడ్డాయి.

**తారు రోడ్ల అభివృద్ధి**

నియోజకవర్గంలోని 48 చోట్ల దెబ్బతిన్న తారు రోడ్ల అభివృద్ధి కోసం రూ.36.92 కోట్లతో పనులు చేపట్టబడ్డాయి. పెద్దగంజాం నుంచి కొత్త గొల్లపాలెం వరకు పూర్తిగా దెబ్బతిన్న రహదారి కొత్త రూపంలో నూతన నిర్మాణానికి రూ.3.15 కోట్లను మంజూరు చేశారు.

**జల్ జీవన్ మిషన్... ప్రతి ఇంటికి తాగునీరు**

నిరంతర తాగునీటి సమస్యను పరిష్కరించడానికి రూపాయల రూ.41.56 కోట్లు వ్యయంతో 171 చోట్ల ఇంటింటికీ కుళాయిల ద్వారా సరఫరా, పాత పైపుల మార్పిడి, ఫిల్టర్ బెడ్స్ ఆధునీకరణ తదితర పనులు పూర్తి అయ్యాయి.

**రైతుల కోసం ప్రత్యేక చర్యలు...**

కొమ్మమూరు, నాగార్జునసాగర్ కాలువలు : 69 పనులు, రూ.3.12 కోట్లు. వరద కాలువల ఆధునీకరణ : 78 చోట్ల, రూ.1.42 కోట్లు. నల్లబర్లీ పొగాకు కొనుగోలు : మార్క్‌ఫెడ్ ద్వారా రూ.149 కోట్ల చెల్లింపులు రైతుల ఖాతాలకు. పశు సంపద రక్షణ: 481 గోకుల షెడ్స్, రూ.7.22 కోట్లు. మినీ ట్రాక్టర్లు, కలుపు యంత్రాలు, డ్రోన్లు : ఆధునిక వ్యవసాయం కోసం. ఫామ్ ఆయిల్ పంట : 250 హెక్టార్లకు అనుమతులు, ప్రతి హెక్టార్‌కు రూ.20,000 విలువైన మొక్కలు, నాలుగేళ్ల పాటు ఏడాదికి రూ.5,250 మైన్టెనెన్స్ సాయం. మహిళల అభ్యున్నతి, యువత, విద్య 6890 మహిళా గ్రూపులకు రూ.514 కోట్ల రుణాలు. పాఠశాలలు, హాస్టల్‌లు, అంగన్వాడీ కేంద్రాలు, విలేజ్ హెల్త్ సెంటర్లు : మొత్తం రూ.31.53 కోట్ల అభివృద్ధి. విద్యార్థులకు సైకిళ్లు, యువతకు జిమ్, ఇండోర్, అవుట్‌డోర్ జిమ్‌లు. సీఎం సహాయ నిధి, మార్టూరులో అన్న క్యాంటీన్ ఏర్పాటు. సమగ్ర అభివృద్ధి నీటి పునరుద్ధరణ, విద్యుత్, దేవాలయాలు గుంటూరు ఛానల్ పొడిగింపు, లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పునరుద్ధరణకు రూ.104.58 కోట్లు. గ్రామాల్లో 24 ఎలక్ట్రికల్ పనులు, రూ.3.75 కోట్లు. 17 ప్రధాన దేవాలయాల అభివృద్ధికి రూ.13.5 కోట్లు.

**నిరంతర సేవ క్యాంప్ కార్యాలయం...**

ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయం ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుంది. ఎమ్మెల్యే ఏలూరి ప్రత్యేక పర్యవేక్షణలో పలు విభాగాలు ప్రజలకు విశేష సేవలు అందిస్తున్నాయి. ఎమ్మెల్యే ఏలూరి సొంత నిధులు రూ.50 లక్షలతో క్యాంపు కార్యాలయంలో జిమ్ ఏర్పాటు చేశారు. యువత ఆరోగ్యం, శారీరక దారుఢ్యానికి తనవంతుగా కృషి చేశారు. ప్రత్యేక ట్రైనర్ తో జిమ్ శిక్షణ అందిస్తున్నారు. ప్రతినిత్యం క్యాంపు కార్యాలయానికి వచ్చే ప్రజలకు భోజన క్యాంటీన్ ఏర్పాటు చేశారు. క్యాంప్






# ఎన్నికల సమయంలో ఓటర్లను భాగస్వాములను చేయడమే జాతీయ ఓటరు దినోత్సవం















**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

ఓటు హక్కు యొక్క ప్రాధ్యానతను ప్రజలకు తెలియచేయడం, ఎన్నికల సమయంలో ఓటర్లను భాగస్వాములను చేయడమే జాతీయ ఓటరు దినోత్సం యొక్క ముఖ్యఉద్దేశ్యమని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలు కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకల్లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ పాల్గొని, జ్యోతి ప్రజ్వలవ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అధికారులు, విద్యార్థులతో కలసి ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఓటర్ నమోదు, ఓటు హక్కు వినియోగం పై ప్రజల్లో అవగాహన కోసం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే ప్రతి ఏటా జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. విశాలమైన భారతదేశం లో దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్న అతి పెద్ద పండుగ జాతీయ ఓటర్ల దినోత్సం అని అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్ళలో భారతదేశం ప్రజాస్వామ్య దేశంగా మనగడ సాగించేదా అనే సందేహం ప్రపంచదేశాలకు ఉండేదని, అలాంటి సందేహాన్ని పటాపంచలు చేస్తూ ఓటు హక్కు అనే వజ్రాయుధంతో ఇతర దేశాలకు ఆదర్శంగా, బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలుస్తూ భారత దేశం యొక్క గొప్పతనాన్ని, ఓటు హక్కు ప్రాధాన్యత, ప్రాముఖ్యత ను తెలియచేయడం జరిగిందన్నారు. ప్రపంచ దేశాల్లో ఎ దేశంలో లేనంత మంది ఓటర్లను కలిగి పారదర్శకంగా ప్రజాస్వామ్య పద్దతిలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. సామాన్య పౌరుడుగా గర్వపడాల్సిన అంశమేమంటే, ఓటు హక్కుతో తనకు నచ్చిన వ్యక్తిని తమ నాయకుడిగా ఎన్నికోవచ్చున్నారు. 1950 జనవరి 25 భారత ఎన్నికల సంఘం ఏర్పడి నాటి నుండి ఎన్నికల ప్రక్రియలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకువచ్చి అత్యంత పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ఒక వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉండరాదని, చనిపోయిన వ్యక్తికి ఓటు ఉండరాదు అనే లక్ష్యంతో ప్రతి సంవత్సరం ఓటర్స్ స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలన్న లక్ష్యంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరుగుచున్నదన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు మాట్లాడుతూ, ఓటర్లలో చైతన్యం కోసం జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. దేశానికి యువత వెన్నుముకలాంటి వారన్నారు. 18 సంవత్సరాలు నిడిన యువతీ యువకులంతా తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లకు ఎపిక్ కార్డులను అందచేయడంతో పాటు, సీనియర్ ఓటర్లను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఓటర్స్ స్పెషల్ సమ్మరీ రివిజన్ ప్రక్రియలో విశేష కృషి చేసిన బిఎల్ఓ లను, రెవెన్యూ అధికారులకు ప్రశంసా పత్రాన్ని అందచేయడం జరిగింది. వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందచేసారు. తొలుత ఓటర్ అవగాహన ర్యాలీని, సంతకాల క్యాంపెయిన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఆర్డిఓ లక్ష్మి ప్రసన్న, జిల్లా విద్యాశాఖాధికారి రేణుక, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, డిఆర్డిఎ పిడి నారాయణ, ఉద్యాన శాఖాధికారి గోపిచంద్, జిల్లా ఓటర్ వాచ్ అధికారి వినియోగదారుల సంఘం సభ్యులు నాగేశ్వరరావు, వివిధ రాజకీయ పార్టీల ఎన్నికల ప్రక్రియ ప్రతినిధులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కండక్టర్లు, డ్రైవర్లు సూపర్వైజర్లు, సిబ్బందితో ప్రతిజ్ఞ







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏపీఎస్ఆర్టీసీ ప్రకాశం రీజియన్ ఆధ్వర్యంలో ఒంగోలు బస్ స్టేషన్లో కండక్టర్లు, డ్రైవర్లు సూపర్వైజర్లు ఇతర సిబ్బందితో ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా లింగ, ప్రాంత, వివక్షత లేకుండా ఓటుని సద్వినియోగం చేసుకుంటూ ప్రజాస్వామ్య అమరికను మరింత పరీక్షి చేస్తామని కార్మికులు వాగ్దానం చేశారు. అందులో రీజనల్ మేనేజర్ జి సత్యనారాయణ, డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావు, పిఓఓ శ్రీనివాస్, ఇతర సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## 'మీకోసం' దరఖాస్తులపై క్షేత్రస్థాయి విచారణ భూములను పరిశీలించిన తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్

**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 25)**

ప్రజా విజ్ఞప్తుల పరిష్కార వేదిక 'మీకోసం' ద్వారా అందిన దరఖాస్తులపై రెవెన్యూ అధికారులు శనివారం క్షేత్ర స్థాయి పరిశీలన నిర్వహించారు. తర్లుపాడు మండలం ఓబయపల్లి, కాలుజువ్వలపాడు, జంగంరెడ్డిపల్లి గ్రామాల పరిధిలో పెండింగ్లో ఉన్న భూ సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్ స్వయంగా క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఓబయపల్లిలోని సర్వే నంబర్ 89, కలుజువ్వలపాడులోని సర్వే నంబర్ 33, జంగంరెడ్డిపల్లిలోని సర్వే నంబర్ 4/1, 4/3 తదితర ప్రాంతాల్లో ఉన్న భూములను ఆయన తనిఖీ చేశారు. మూడమంచు అల్లూరమ్మ, తంగిరాల బేబీ, మేకల పెద్ద నరసింహులు సహా మొత్తం 11 మంది దరఖాస్తుదారులకు సంబంధించిన భూ సమస్యల పై ఈ విచారణ జరిగింది. భూమి యొక్క వాస్తవ స్థితిగతులు, సరిహద్దులు, విస్తీర్ణాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల్లో ఉన్న వివరాలకు, క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితికి గల వ్యత్యాసాలను గమనించి, నివేదికలు సిద్ధం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అర్హులైన ప్రతి దరఖాస్తుదారునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, భూ వివాదాల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని ఈ సందర్భంగా తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ షేక్ షరీఫ్, సర్వేయర్ మనోహర్, విఆర్ఏ సురేష్, అర్జీదారులు పాల్గొన్నారు.

## మీర్జాపేటలో పారిశుద్ధ్యం పై అవగాహన కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, జనవరి 25)**

గ్రామస్తులందరూ పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి ఉండాలని, తద్వారానే ఆరోగ్యవంతమైన గ్రామాన్ని నిర్మించుకోగలమని తర్లుపాడు మండల అభివృద్ధి అధికారిణి ఒంగోలు అన్నమ్మ పేర్కొన్నారు. శనివారం మీర్జాపేట గ్రామపంచాయతీలో జరిగిన పారిశుద్ధ్య అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఇంట్లోనూ తడి చెత్తను, పొడి చెత్తను వేరువేరుగా ఉంచి పంచాయతీ సిబ్బందికి అందజేయాలని కోరారు. గ్రామంలో ఇంకా మరుగుదొడ్లు లేనివారు వెంటనే వాటిని నిర్మించుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం కోసం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరవని, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో జరుగుతున్న హౌస్ హోల్డ్ సర్వేను అత్యంత వేగంగా, పక్కాగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని ఎంపీడీఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాళంగి శ్రీను, ప్రధానోపాధ్యాయులు పిన్నిక శ్రీహరి చక్రవర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ హర్షవర్ధన్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడాన్ని అరికట్టేందుకు చర్యలు చేపడుతున్న ప్రకాశం పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వల్ల ప్రజల భద్రతకు భంగం కలగకుండా, పరిసరాల పరిశుభ్రతను కాపాడేందుకు, నేరాలు నియంత్రణ కొరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ఈ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే ప్రక్రియను పూర్తిగా అరికట్టేందుకు పోలీస్ లు విస్తృత స్థాయిలో చర్యలు తీసుకుంటోంది. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల జరిగే రోడ్డు ప్రమాదాలు, అకతాయిల అల్లర్లు, చిన్న చిన్న ఘర్షణలు, మహిళలు మరియు వృద్ధులకు కలిగే ఇబ్బందులను నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. బహిరంగ మద్యం సేవించేందుకు స్థావరాలుగా మారిన ప్రదేశాలను గుర్తించి, వాటిని శుభ్రం చేసే కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు స్వయంగా చేపడుతున్నారు. ఆయా ప్రాంతాల్లో మద్యం సేవించే వ్యక్తులను ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా చేసి, గ్రామాలు మరియు పట్టణాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను వారికి గుర్తు చేస్తున్నారు. ఈ సంవత్సరం జనవరి నెల నుండి ఇప్పటివరకు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన 231 ప్రదేశాలను గుర్తించగా, వాటిలో 193 ప్రదేశాలను ఇప్పటికే శుభ్రం చేయడం జరిగింది. అదే విధంగా మార్కాపురం జిల్లాలో మొత్తం 313 ప్రదేశాలను గుర్తించగా, వాటిలో 304 ప్రదేశాలను శుభ్రం చేశారు. మిగిలిన ప్రదేశాలను కూడా శుభ్రపరిచే కార్యక్రమం కొనసాగుతోందని తెలిపారు. పోలీసు సిబ్బంది స్వయంగా పాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా మార్చడం ద్వారా అక్కడ మళ్లీ అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా నియంత్రించవచ్చని, పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం వలన నేరాలకు అవకాశం తగ్గి సమాజంలో శాంతియుత వాతావరణం ఏర్పడుతుందని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రతకు భంగం కలిగించే ఏ చర్యనైనా సహించబోమన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిని గమనించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు. అదేవిధంగా, స్మార్ట్ ఫోన్ ద్వారా వీడియో రికార్డు చేసి పోలీస్ శాఖ వాట్సాప్ నెంబర్ 9121102266 కు పంపవచ్చని లేదా 112 కు డయల్ చేయవచ్చని సూచించారు. ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని పోలీసులు తెలిపారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమైనది

### జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

### జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఈ అంశాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాల్సిన అవసరం ఉందని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా పోలీస్ గ్రౌండ్లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందితో "ఓటర్స్ డే" ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ భారత్లో జనవరి 25వ తేదీకి ఒక ప్రత్యేకత ఉందని ఈ రోజు దేశవ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామని, దేశంలో 1950 జనవరి 25న ఎన్నికల కమిషన్ ను ఏర్పాటు చేసిన సందర్భంగా నేషనల్ ఓటర్స్ డేను నిర్వహిస్తున్నమన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన ఉద్దేశమని, 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులను నూతన ఓటరుగా నమోదు చేయుట ద్వారా వారిని ప్రజాస్వామ్యంలో భాగస్వాములను చేయటమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో ఓటు ఎంతో పవిత్రమైనదన్నారు. ఓటు హక్కు ద్వారా ఎంతో మనల్ని పరిపాలించే నాయకులను ఎన్నుకోగలుగుతున్నామన్నారు. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది భారతదేశ పౌరులమయిన మేము, ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో, మన దేశ ప్రజాస్వామ్య సాంప్రదాయాలను, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల ప్రభావాన్ని నిలబెడతామని, మతం, జాతి, కులం, వర్గం, భాష లేదా ఎటువంటి ఒత్తిడులకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలలో నిర్భయంగా ఓటును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు శ్రీకాంత్ బాబు, నాగరాజు, శ్రీనివాసరావు, విజయకృష్ణ, ఆర్ఐలు సీతారామిరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీ మల్లెంకొండ స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 25)**

గోపవరం మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలో వెలసిన శ్రీ మల్లెంకొండ స్వామివారిని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, స్టేట్ ఏపీఐఐసీ డైరెక్టర్ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్రెడ్డి ఆదివారం రథసప్తమి పురస్కరించుకుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులతో బద్వేల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెస్ట్ ఎలెక్టోరల్ ఆఫీసర్‌గా అవార్డు అందుకున్న సబ్ కలెక్టర్ శివ రామిరెడ్డి




(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 25)
మార్కాపురం సబ్ కలెక్టర్‌గా పనిచేస్తున్న మాదాల శివ రామిరెడ్డి రాష్ట్ర స్థాయిలో బెస్ట్ ఎలెక్టోరల్ ఆఫీసర్ గా ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఆదివారం విజయవాడలో జరిగిన 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి ఆయన ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది. అవార్డు అందుకున్న సందర్భంగా సబ్ కలెక్టర్ శివ రామిరెడ్డి కి పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 25)
రథసప్తమి వేడుకలు సందర్భంగా ఆదివారం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని శ్రీశైలం దేవస్థానం పాలకమండలి చైర్మన్ రమేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో సమావేశమయ్యారు. ఆలయానికి చేరుకున్న శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్‌కు రథ సప్తమి ఉత్సవ సమితి చైర్మన్ యక్కలి కాశీ విశ్వనాధం ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, టిడిపి నాయకులు తాళ్లపల్లి సత్యనారాయణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్‌రెడ్డి, జెవి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు నరాల శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జి పివి కృష్ణారావులతో పాటు బిజెపి పట్టణ కార్యకర్తలు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మేరా భారత్ మహాన్ అవార్డ్ అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 25)
ఆర్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి ఎస్ నారాయణరెడ్డి మేరా భారత్ మహాన్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గొట్టిముక్కల చెన్నకేశవులు ఆధ్వర్యంలో ముఖ్య అతిథులు డాక్టర్ పి వి పి అంజనీ కుమారి చీఫ్ సూపరింటిండెంట్ సిటీ సివిల్ కోర్ట్ హైదరాబాద్, ఇ రమణమ్మ గుడివాడ సి ఐ, యస్ కె కరీముల్లా యువ తేజం ఫౌండర్ జి నాగబాబు, యువ ఫౌండేషన్ చైర్మెన్, డా కవి ఎన్ రామకృష్ణ చేతుల మీదుగా మేరా భారత్ మహాన్ పురస్కారం అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు అనంతరం బి యస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికంగా సామాజికంగా చేస్తున్న సేవా కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో చూసి అవార్డ్ అందించినందుకు జి చెన్నకేశవులకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ హర్షిణీలో ఎమ్మెల్యే సాంబన్నకు శుభాకాంక్షలు

### ఆకట్టుకున్న విద్యార్థుల అద్భుత ప్రదర్శన




(షణ్ముఖ వెలుగు, మార్టూరు, జనవరి 25)
అభివృద్ధి ప్రదాత, ప్రగతి బాటలో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ హర్షిణీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో విద్యార్థులు వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. మార్టూరు కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 600 మందికి పైగా విద్యార్థులు పాల్గొని ప్రత్యేక ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు "ప్రగతి బాటసారి సాంబన్నకు జయహోఁ జయహో సాంబన్న" అంటూ నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేకు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా సేవలో నిరంతరం ముందుండే ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉన్నత పదవులు అధిరోహించాలని విద్యార్థులు ఆకాంక్షించారు. విద్యా రంగానికి ఎమ్మెల్యే అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే విధంగా ఆయన సేవలు కొనసాగాలని శ్రీ హర్షిణీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ గద్దం ఆంజనేయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యాసంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను, పోలీసు పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు

### గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి








(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 25)
జనవరి 26న ఒంగోలు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ బలగాలు, హోమ్ గార్డులు, ఎన్సీసీ విభాగాల నుండి మొత్తం 6 ప్లాటూన్లతో నిర్వహించిన కవాత్ రిహార్సల్స్‌ను ఆదివారం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు పరిశీలించారు. ఈ కవాత్‌కు ఆర్ఐ రమణ రెడ్డి పెరేడ్ కమాండర్‌గా వ్యవహరించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీస్ బలగాల కవాత్‌ను పరిశీలించి కవాత్‌ను నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు సూచించారు. ఈ వేడుకలకు అతిథులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, విద్యార్థులు హాజరు కానున్న నేపథ్యంలో పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, ఎక్కడా ఎటువంటి అసౌకర్యాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. అలాగే మంచినీటి సదుపాయం, వాహనాల పార్కింగ్, రాకపోకల నియంత్రణ వంటి అంశాలపై కూడా పలు సూచనలు తెలియజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రకాశం పోలీస్ పరేడ్ ద్వారా ప్రకాశం ఖ్యాతిని చాటి చెప్పాలన్నారు. ఈ గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో మహిళా, హోమ్ గార్డ్ ప్లాటూన్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గణతంత్ర వేడుకలకు హాజరయ్యే ముఖ్యఅతిధులు, ప్రజానీకానికి దేశ ఉన్నతిని చాటేలా పోలీస్ పరేడ్ సాగాలన్నారు. గణతంత్ర దినోత్సవం నాడు మరింత ఉత్సాహంగా కవాతు ప్రదర్శన చేయాలని సూచించారు. తీవ్రవాదులు, అతివాదులు, ముఖ్యమైన ప్రజా ప్రతినిధులను, విఐపిలను ఏదైన ప్రాంతంలోని రూమ్‌లో బంధించినప్పుడు మన పోలీస్ స్పాట్ కమాండో లు రంగంలోకి దిగి సురక్షితంగా ప్రముఖలను ఎలా కాపాడుతారో డెమో ద్వారా ప్రదర్శించారు. గణతంత్ర దినోత్సవం రోజున ఇంకా అద్భుతంగా ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, ఎఆర్ డిఎస్పీ కె శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు సబ్ డివిజన్ సీఐలు శ్రీకాంత్ బాబు, నాగరాజు, శ్రీనివాసరావు, విజయకృష్ణ, సోమశేఖర్, ఆర్ఐలు సీతారామిరెడ్డి, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

---

## యువత చేతిలో దేశ భవిత

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

### చీమకుర్తి మండల తహసీల్దార్ ఆర్ బ్రహ్మయ్య








(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 25)
దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, కొత్తగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ ఆర్ బ్రహ్మయ్య తెలిపారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా చీమకుర్తి మండల తహసీల్దార్ కార్యాలయంలో ఓటర్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ఓటుహక్కు మన బాధ్యత కూడా అని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కలిగి ఉండాలని, తద్వారా ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు ప్రలోభాలకు లొంగకుండా ఓటు సద్వినియోగం చేసుకొని మంచి నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న చీమకుర్తి పురపాలక సంఘం కమిషనర్ రామకృష్ణయ్య మాట్లాడుతూ ఓటు హక్కు అనేది మన జన్మ హక్కు అని, ఓటు హక్కు ద్వారా మంచి పాలనకు పునాది కావాలని, ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని ఓటు హక్కును ప్రలోభాలకు అమ్ముకోకుండా దేశ భవిత పునాది రాళ్లుగా నిర్మించాలని కోరారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం నుండి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, చీమకుర్తి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పిడతలపూడి రోడ్ మరియు చీమకుర్తి బస్టాండ్ నందు ఓటర్ల ప్రతిజ్ఞ చేసి అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు, ర్యాలీ అనంతరం తహసీల్దార్ కార్యాలయం నందు నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా చీమకుర్తి మండల పరిధిలో 60 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటీజన్స్ కు ఘనంగా సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో వారితోపాటువీజూ లు నరసింహారావు, శివాజీ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాపట్ల పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గొల్లపూడి సుబ్బారావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య, కందిమళ్ళ గంగాధర్, కాట్రగడ్డ రమణయ్య, కూనంనేని లోకేష్, కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య, ముత్యాల సురేష్, జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, చీమకుర్తి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, బిఎల్ఓలు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటు ఓ వజ్రాయుధం తహశీల్దార్ జె ప్రభాకర్‌రావు






(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 25)
ఓటు ఓ వజ్రాయుధం అని ఓటు హక్కుతో రాజ్యాధికారాన్ని నిర్ణయించే రాజులు ప్రజలేనని తహశీల్దార్ జె ప్రభాకరరావు అన్నారు. ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండలంలో తహశీల్దార్ జె ప్రభాకరరావు ఆద్వర్యంలో చిన్నగంజాం రెవెన్యూ కార్యాలయం నుండి చిన్నగంజాం మెయిన్ సెంటర్ వరకు కేజీవీబీ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ నినాదాలు చేసారు. ఓ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రజలు ఎంత చైతన్యవంతమై ఓటు హక్కును పొంది తద్వారా దాన్ని సద్వినియోగం చేసుకుంటారో సుపరిపాలనకు అంత బాటలు వేసినవారవుతారన్నారు. ఇప్పటికైనా యువతలో ఓటు చైతన్యం, ఆసక్తి పెరగాల్సిన అవసరం ఉందిని చైతన్యంతో ఓటు వేసేందుకు అందరూ ముందుకొస్తేనే సమాజానికి మేలు జరుగుతుందని తెలిపారు. అనంతరం సంగీత, అటల పోటీల్లో ప్రతిభ కనబరించిన కేజివిబి విద్యార్థినీలకు బహుమతులు, సర్టిఫికేట్లను తహశీల్దార్ ప్రభాకరరావు, డిప్యూటీ తహశీల్దార్ కె సుజాతలు అందజేశారు. చివరిగా రెవెన్యూ కార్యాలయంలో 80 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్‌కు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జె ప్రభాకరరావు, డిప్యూటీ తహశీల్దార్ కసుకుర్తి సుజాత, సీనియర్ అసిస్టెంట్ దేవరకొండ నాగజ్యోతి, జేఈ శ్రీనివాసరావు, యడ్ల విజయ్ కుమార్, విఆర్వోలు, విఅర్ఏలు పాల్గొన్నారు.

---

## మాజీ ఎమ్మెల్యే కదిరిని కలిసిన ప్రజాప్రతినిధులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 25)
మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును శీలంవారిపల్లి లోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి నియోజకవర్గానికి చెందిన సీఎస్ పురం ,పిసి పల్లి మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు వైసీపీ ముఖ్యనాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ



పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో సియస్‌పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు పెరుగు సుబ్బారామయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ బుజ్జి, చెన్నపునాయునిపల్లి సర్పంచ్ యనమల సుబ్బయ్య, నూనె పోలయ్య, వై గోపాలకృష్ణ, పిసిపల్లి మండలం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోలు జయరామిరెడ్డి, నరాల కొండారెడ్డి, వి నాగిరెడ్డి, ముప్పూరి శ్రీనివాసులు, మడతల ఓబుల్‌రెడ్డి, లింగాలదిన్నె నరసింహారెడ్డి, మూలె మాల్యాద్రి, మునగల నారాయణరెడ్డి, గోను చంద్రశేఖర్‌రెడ్డి, కదిరి రమణయ్య, మూరం కాశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 18 ఏళ్లు నిండిన వారంతా ఓటర్‌గా నమోదు కావాలి




**ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**యువతే దేశానికి వెన్నెముక**
**ఓటుతో మంచి నాయకుని ఎన్నుకునే అవకాశం యువతకు ఉంది**
**ఓటు హక్కు చాలా విలువైనది**
**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జనవరి 25)**
ప్రజాస్వామ్యంలో 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాల్ నందు ఆదివారం ఘనంగా జరిగింది. జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వై జంక్షన్ బస్టాండ్ నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ అగ్రభాగాన నిలిచి యువతను ప్రోత్సహించారు. "నా దేశం-నా ఓటు అంటూ" యువత పెద్ద పెట్టున నినదించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా విలువైనదని కలెక్టర్ చెప్పారు. ఓటు ద్వారా మంచి నాయకుడు, మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవచ్చన్నారు. తద్వారా మంచి సమాజం నిర్మాణంలో మనం భాగస్వాములు కావచ్చన్నారు. ప్రజాస్వామ్యం అమల్లోకి రాగానే 1950 సంవత్సరం జనవరి 25వ తేదీన ఎన్నికల కమిషన్ ఏర్పాటైందన్నారు. దేశానికి యువత వెన్నుముకలాంటి వారన్నారు. అప్పటినుంచి యువతను చైతన్య పరుస్తున్నట్లు వివరించారు. యువతీ యువకులంతా తప్పనిసరిగా ఓటు హక్కు పొందాలని సూచించారు. ఓటు




ఎలా వేయాలి, ఎక్కడ వేయాలి అనే విషయాలపై నా తల్లిదండ్రులు నాకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించే వారిని చెప్పారు. ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తి కాగానే, చివరి పరీక్ష రాసిన వెంటనే పరీక్షా కేంద్రం నుంచి నేరుగా యూనిఫాంలోనే వెళ్లి ఓటు హక్కు కొరకు నా పేరు నమోదు చేయించుకున్నానని తన అనుభవాలను వివరించారు. అలాగే మీరు కూడా మీ ఓటు హక్కు వినియోగించుకోడానికి 18 ఏళ్ల నిండగానే మీ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఓటు హక్కుపై యువత అవగాహన




పొందాలన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివిధ రంగాలలో సామాజిక సేవలు అందించే వారికి గణతంత్ర దినోత్సవంలో బాపట్ల పురస్కారం అవార్డు అందజేస్తామని తెలిపారు. సోమవారం పోలీస్ కవాతు మైదానంలో జరిగే 77వ గణతంత్ర దినోత్సవానికి జిల్లా ప్రజలందరూ హాజరు కావాలని ఆయన కోరారు. అనంతరం ఓటర్ నమోదు కార్యక్రమంలో ప్రతిభ కనపరిచిన రెవిన్యూ అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. వక్తృత్వ పోటీలలో విజేతలైన విద్యార్థులకు నగదుతో పాటుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీఓ పి గ్లోరియా, ఉప కలెక్టర్ లవన్న, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, పట్టణ ప్రజలు, వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని దివ్యశ్రీను అభినందించిన అధికారులు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 25)**
16 వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకొని ఎర్రగొండపాలెం మండల స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో ద్వితీయ స్తానంలో నిలిచిన బ్రిలియంట్ హైస్కూలు విద్యార్థిని వి దివ్యశ్రీ ను వెలుగొండ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ, యర్రగొండపాలెం మండల తహసీల్దార్ మంజునాథ్‌రెడ్డి, యర్రగొండపాలెం విద్యాశాఖాధికారులు ఆంజినేయులు మల్లునాయక్ మెమెంటోతో సత్కరించి అభినందించారు. ఆదివారం 16 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎర్రగొండపాలెం బాలుర గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా సత్యనారాయణ మంజునాథ్ రెడ్డి పాల్గొని వ్యాస రచన పోటీల్లో మండల స్థాయిలో ద్వితీయ స్థానం నిలిచిన 8 వ తరగతి విద్యార్థిని దివ్యశ్రీ కు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని,విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ తో చదువుకొంటూ ఓటు ప్రాధాన్యత ను తెలుసుకొని దాని విలువను తల్లిదండ్రులకు తెలియజేసి ప్రజాస్వామ్యంను విజయవంతం చెయ్యడం లో ముఖ్య పాత్రను పోషించాలని అన్నారు.. వ్యాస రచనలో మంచి ప్రతిభను చూపి మండల స్థాయిలో ద్వితీయ బహుమతి పొందిన దివ్యశ్రీ ను బ్రిలియంట్ హైస్కూలు కరస్పాండెంట్ బి.కుల్లాయప్ప అభినందించారు.

## రోడ్డుకు ఇరువైపుల చెట్లు తొలగింపు



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, జనవరి 25)**
రోడ్డుకు ఇరువైపునా పెరిగిన చెట్లను తొలగించారు. మండలంలోని బోయడగుంపుల గ్రామ పంచాయితీలో ఉన్న జెడ్‌పి హైస్కూల్ ఎదురు పిచ్చి చెట్లు రోడ్ కు ఇరువైపులా అల్లుకపోవడంతో స్కూల్ హెడ్ మాస్టర్, పంచాయితీ కార్యదర్శి జంగిల్ క్లియరెన్స్ చేస్తే పిల్లలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని సర్పంచ్‌ను కోరారు. వెంటనే స్పందించిన గ్రామ పంచాయతీ సర్పంచ్ బలుసుపాటి లూధియా నాగరాజు తన సొంత నిధుల ద్వార జెసిబితో రోడ్డుకు ఇరువైపుల వున్న పిచ్చిచెట్లను తొలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బలుసుపాటి లూధియా నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఓటు ఆదాయం కాదు ఆయుధం

### జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ సంస్థ పిలుపు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**
ప్రజాస్వామ్యం వ్యవస్థలో ఓటరు తన ఓటును ఆదాయంగా కాకుండా ఆయుధంగా వినియోగించుకొని తన భవిష్యత్తును రక్షించుకోవాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి వీరభద్రా చారి పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా సంస్థ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఉన్న భారతదేశ ఎన్నికల ప్రక్రియలో ఓటరు చైతన్యంతో కూడిన భాగస్వామ్యం తో మాత్రమే ముందుకు సాగుతుందని అన్నారు. ఓటరు తన ఓటు ని సద్వినియోగం చేసుకోవడం ద్వారానే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని,జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా ఓటర్లందరికి ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతి ఒక్క ఓటరు సామాజిక స్పృహతో చైతన్యంతో ఓటు వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు మాత్రమే కాదు బాధ్యతగా కూడా దాన్ని వినియోగిం చాలని ఆయన కోరారు. ప్రస్తుత ప్రజాస్వామ్య ఎన్నికలలో 50 నుంచి 60 శాతం మించని ఓటర్ ఓటువినియోగ శాతం బాధ కలిగిస్తుందని అన్నారు. ఓటు హక్కు పొందడంలో ఓటు హక్కుని అందించడంలో ప్రభుత్వాలు,ఎన్నికల సంఘం అనేక విధాలుగాకృషి చేస్తున్నప్పటికీ, ఓటు వినియోగంలో ఓటరు నిర్లక్ష్యం వలన ప్రజాస్వామ్యంలో సత్ఫలితాలు రావడం లేదన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు మరియు అభ్యర్థులు ఓటర్లను ప్రలోభం చేస్తున్నటువంటి విధానాలపై ఎన్నికల సంఘం కట్టడి చేయాలని అన్నారు. ఎన్నికల విధానాలను, ఎన్నికల ప్రక్రియని మరింతగా సంస్కరించి కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహించే విధంగా ఎన్నికల సంఘం పనితీరు మెరుగుపడాలని వీరభద్రా చారి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ఓటు ఉండాలని ఆశించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఓటరు నిక్కచ్చిగా నిజాయితీగా ఓటు వినియోగం చేసుకొని ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయాలని వీరభద్రాచారి ఓటర్లను అభ్యర్థించారు. ఓట్ ఫర్ డెమోక్రసీ నాట్ ఫర్ కరెన్సీ అని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సౌధాని, భూమన్న యాదవ్, ప్రముఖ న్యాయవాదులు జి మధుసూదన్‌రెడ్డి, కే ప్రజ్యోత్ కుమార్, జి అజయ్ భువన, సామాజిక కార్యకర్తలు చిలుకూరి తిరుపతి, ప్రతాప్‌రావు, అనిల్ యాదవ్, బాబా ప్రకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం

### కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్‌రెడ్డి




**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 25)**
ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు పొందాలని, ఓటు ఉన్న ప్రతీ ఒక్కరూ కూడా ప్రతీ ఎన్నికలలో తప్పనిసరిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్‌రెడ్డి తెలిపారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల నమోదు అధికారి రెవెన్యూ డివిజనల్ అధికారి కనిగిరి పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణములో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు అందరూ తమ ఓటు హక్కుని తమ జన్మ హక్కుగా భావించి సదరు ఓటుని ఎన్నికల సమయంలో వినియోగించుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కు ఉన్న ప్రాధాన్యత గురించి వివరించారు. యువతను ఉద్దేశించి ఓటు హక్కు యొక్క విలువలను మరియు ప్రాధాన్యతను గురించి తెలిపారు. సదరు వేడుకలలో కనిగిరి నియోజకవర్గం స్థాయి పరిధిలోని విద్యార్థులకు మూడు రోజులకు ముందుగా జూనియర్ స్థాయి, సీనియర్ స్థాయి పరిధిలో నిర్వహించిన క్విజ్ వాచర్ వచ్చిన, డెబిట్ పోటీలకు సంబంధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేయడం జరిగింది. అలాగే సీనియర్ సిటిజన్ పెన్షన్ల ఓటర్లను, నూతనంగా ఓటు పొందిన యువతను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నర్రా జయలక్ష్మి, ఏఎస్ ఓ రమణారెడ్డి, ఎన్నికల ఉప తహసిల్దార్ రవిచంద్ర, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, విద్యాధికారి నారాయణరెడ్డి, రామ్‌రెడ్డి, హై స్కూల్ హెడ్మాస్టర్ సంజీవరావు, బూత్ లెవెల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






## 120 ఫస్ట్ ఎయిడ్ కిట్లు అందజేసిన

## శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి, శ్రావణి హాస్పిటల్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 25)**
ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే ప్రయాణికుల కోసం అత్యవసర పరిస్థితులలో వినియోగించుకునేందుకు శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ప్రథమ చికిత్స కిట్స్‌ను అందించారు. మార్కాపురం జిల్లా ఆర్టీసీ డిపో నందు సుమారు 120 ఫస్ట్ ఎయిడ్ కిట్లను శ్రావణి చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి, శ్రావణి హాస్పిటల్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ డిపో మేనేజర్ నరసింహులుకు అందించారు. ఆర్టీసీ డిపో మేనేజర్ అభ్యర్థన మేరకు కిట్స్ ను అందించడం జరిగిందని, ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలలో అత్యవసర పరిస్థితులలో ప్రయాణికుల ప్రాణాలను రక్షించేందుకు ప్రథమ చికిత్స ఎంతో అవసరమని డాక్టర్ కనకదుర్గ అన్నారు. అనంతరం డాక్టర్ కనకదుర్గను ఆర్టీసి సిబ్బంది శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలి

### తహసీల్దార్ కృష్ణమోహన్

### ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రతిజ్ఞ చేసిన రెవెన్యూ అధికారులు




**(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, జనవరి 25)**
ఓటు హక్కు కలిగిన యువకులు, మహిళలు, ఓటర్లు ఓటును సక్రమంగా సద్వినియోగం చేసుకొని మంచి నాయకుని ఎన్నుకోవాలని తహసిల్దార్ కృష్ణమోహన్ అన్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద నుండి జాతీయ ఓటర్ల దినోత్సవం-2026 సందర్భంగా ఓటర్ల దినోత్సవం ఆదివారం ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. సెంటర్లో మానవహారం లాగా ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఓటు హక్కు కల్పిస్తుందని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు కోసం తహసిల్దార్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఓటు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ వద్ద రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించి ఓటర్లు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారులు రెవెన్యూ అధికారులు బూత్ లెవెల్ అధికారులు, ఓటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం పచ్చగా ఉంటే జగన్ రెడ్డికి కడుపు మంట
## యాగంటి




(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 25)

రాష్ట్రం పచ్చగా ఉంటే జగన్‌రెడ్డికి కడుపు మంట అని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బెంగుళూరు ఎలహంక ప్యాలెస్ లో విశ్రాంతి తీసుకుంటూ అప్పుడప్పుడు చుట్టం చూపుగా ఆంధ్ర రాష్ట్రానికి వచ్చి కూటమి ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి కడుపు మంటతో ప్రజలు తనను ఎక్కడ మర్చిపోతారని భయంతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల మీద తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పు తప్పుదారి పట్టించాలని జగన్‌రెడ్డి చేస్తున్న కుటీల నీతిని ప్రజలను నమ్మే పరిస్థితి లేదు అని వెల్లడించారు. దేవతలు నడయాడిన ప్రజా రాజధానిలో నిర్మిస్తున్న నిర్మాణాల మీద కూడా కూటమి ప్రభుత్వం అధిక ఖర్చు చేస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని చదరపు అడుగుకి రాజధానిలో కేవలం రూ.5 వేల నుంచి రూ.6వేలు మాత్రమే ఖర్చు పెడుతుందని వెల్లడించారు. వైసీపీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి జల్సాల కోసం పబ్జి ఆటలు ఆడుకోవడం కోసం రుషికొండ మీద నిర్మించిన ప్యాలెస్ చదరపు అడుగుకి రూ.15,600 ఖర్చు పెట్టింది నిజం కాదా అని ప్రశ్నించారు. దాదాపుగా రూ.580 కోట్లు ప్రజాధనాన్ని తన విలాసలా కోసం జగన్మోహన్ రెడ్డి ఖర్చు పెట్టింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అమరావతిని ప్రపంచం మెచ్చేలా భారతదేశం గర్వపడేలా నారా చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారని తెలిపారు. కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడుకి వున్నా పరిపాలన, రాజకీయ అనుభవంతో వెంటిలేటర్ మీద ఉన్న ఆంధ్ర రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలతో మెరుగుపరుస్తూ చక్క దిద్దుతున్నారని తెలిపారు. చంద్రబాబు 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు 71 % పూర్తి చేస్తే జగన్మోహన్ రెడ్డి గత ఐదు సంవత్సరాల అధికారంలో కేవలం 3% పర్సంటేజ్ చేశాడు అని వెల్లడించారు. 2024 లో చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టుని పరుగులు పెట్టిస్తున్నారు అని 2027 మార్చి నాటికి పూర్తి చేసి పోలవరం ప్రాజెక్టుని జాతికి అంకితం చేయాలని నిబద్ధతో పని చేస్తున్నాడు చంద్రబాబు అని వెల్లడించారు. చంద్రబాబు నాయుడు తన క్రెడిట్ చోరీ చేశారని గగ్గోలు పెడుతున్నాడు జగన్‌రెడ్డి. ఏమిటి చంద్రబాబు క్రెడిట్ చోరీ చేసింది? వైసీపీ ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రాన్ని గంజాయి వనంగా తయారు చేశావు. నారా చంద్రబాబునాయుడు ఈగల్ టీంను ఏర్పాటు చేసి గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేసినందుకు క్రెడిట్ చోరీ చేశారు అనాలా జగన్‌రెడ్డి. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు భారీగా పెంచి రాష్ట్ర ప్రజలను పిప్పి పిండి చేశాడు. జగన్ రెడ్డి అని, కానీ చంద్రబాబు విద్యుత్ ఛార్జీలు తగ్గించి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం లభించేలా చేశారు. అందుకు క్రెడిట్ చోరీ అనాలా జగన్‌రెడ్డి. గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో కల్తీ మందు, మైన్స్, శాండ్, ఇలా అన్నిట్లో దోపిడీ చేసింది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తన క్రెడిట్‌ను చోరీ చేస్తున్నాడని గగ్గోలు పెడుతున్న జగన్‌రెడ్డి నీకు ఉన్న క్రెడిట్ ఏమిటి ల్యాండ్ మాఫియా, గంజాయి మాఫియా, డ్రగ్స్ మాఫియా నీ దగ్గర ఉంచుకో. అలాంటి క్రెడిట్ మా చంద్రబాబు నాయుడుకు అవసరం లేదు అని జగన్ మోహన్‌రెడ్డికి చురకలు అంటించారు. రాష్ట్రంలో ఉన్న రైతు సోదరుల పట్టాదారు పాస్ పుస్తకాలు మీద నీ బొమ్మ వేసుకొని పంపిణీ చేస్తే, నారా చంద్రబాబు నాయుడు రాజముద్రతో రాష్ట్ర ప్రజలకు పంపిణీ చేయడమే క్రెడిట్ చోరీ అనలా జగన్‌రెడ్డి. అని అన్నారు. శ్రీ వెంకటేశ్వరస్వామి వారి భక్తులు పరమ పవిత్రంగా భావించే తిరుమల లడ్డూని పాలే లేని కల్తీ నెయ్యితో, రసాయణాలతో కల్తీ చేసిన జగన్‌రెడ్డి అండ్ కో ఆ పాపకార్యం ద్వారా రూ.250 కోట్ల స్కామ్ చేసింది నిజమే అని అన్నారు. ఇది వాళ్ళో వీళ్లో చెప్పిన మాట కాదు అని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్ దర్యాప్తు చేసి నిగ్గు తెలిచిన పచ్చి వాస్తవం కాదా అని వెల్లడించారు. పారిశ్రామికవేత్తలకు రియల్ టైంలో( స్పీడ్ అప్ బిజినెస్ ) అనుమతులు ఇస్తూ ఏపీకి బ్రాండ్ ఇమేజ్ తీసుకొచ్చారు చంద్రబాబు అని భారతదేశానికి వచ్చే పెట్టుబడులలో 25% ఒక ఆంధ్ర రాష్ట్రానికి వచ్చాయన్నారు. ఇంది ఎంతో శుభసూచకమని, అది కేవలం నారా చంద్రబాబు నాయుడు మీద ఉన్న నమ్మకంతో వచ్చాయని, వచ్చే 20 సంవత్సరాలు కూటమి పార్టీలు అధికారంలో ఉంటాయనే దృఢ సంకల్పంతో రాష్ట్రంలోకి 20 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రజలందరూ కూడా కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం, ఆంధ్ర రాష్ట్రానికి వస్తున్న భారీ పరిశ్రమలు, ఆంధ్ర రాష్ట్రంలో భారీగా నిర్మిస్తున్న నీటి పారుదల ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రజలను కోరారు. జగన్మోహన్‌రెడ్డికి ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని దివాలా తీయించాడన్నారు. జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు ఎవరు కూడా నమ్మవద్దని, నమ్మి మోసపోవద్దని ప్రజలను ఆయన కోరారు.

## రెవెన్యూ కార్యాలయంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 25)

మండల కేంద్రమైన ఉలవపాడు రెవెన్యూ కార్యాలయం నందు 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల రెవెన్యూ తహసిల్దార్ అధ్యక్షతన ఓటర్ల అవగాహన సదస్సు నిర్వహించబడింది. అనంతరం కార్యాలయం నుంచి ఇబ్బందితో మెయిన్ రోడ్ సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరి అక్కడ మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి తహసిల్దార్ తమ సిబ్బందితో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. తదుపరి తహసిల్దార్ మాట్లాడుతూ మనది ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, ప్రజాస్వామ్యం ఓటు అనే పునాది పై ఆధారపడి ఉందని దానిని పరిరక్షించుకోవాల్సినటువంటి అవసరం అందరిమీద ఆధారపడి ఉంటుందని తెలియజేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు యొక్క ప్రాధాన్యత గురించి వివరించి, ప్రలోభాలకు లొంగకుండా ప్రజాస్వామ్య పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. అలాగే 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ తప్పనిసరిగా ఓటు హక్కు కలిగి ఉండాలని, రాజ్యాంగపరంగా లభించినటువంటి ఓటు హక్కు గురించి వివరించారు. మీ గ్రామాల్లో నిరక్షరాస్యులచేత కూడా ఓటరుగా నమోదు చేయించి సక్రమ పద్ధతిలో ఓటు హక్కును వినియోగించుకోనేలా చూడాలని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉత్తమ అసిస్టెంట్ ఎలక్టోరల్ అధికారిగా తహశీల్దార్ కృష్ణారెడ్డికి అవార్డు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 25)

జాతీయ ఓటర్ల దినోత్సవం ఒంగోలులోని పిజిఆర్ఎస్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ అసిస్టెంట్ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారిగా పొదిలి మండల తహసీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## 10 కుటుంబాలు టిడిపిలో చేరిక

పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
మాజీ ఎమ్మెల్యే విజయమ్మ




(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 25)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఆదివారం బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలం మాడపూర్ గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ నుండి 10 కుటుంబాలు టీడీపీలో చేరారు. అట్లూరు మండలం టిడిపి అధ్యక్షులు పాపదిపు మల్లికార్జున్‌రెడ్డి, టిడిపి స్టేట్ ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పలువురికి టిడిపి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాదాపూర్‌కు చెందిన కుప్పం పెద్ద సుబ్బారెడ్డి, రమణారెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రమణారెడ్డితో పాటు మరి కొందరు టిడిపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మద్దిక పుల్లారెడ్డి, అల్లం వెంకటసుబ్బయ్య, రెడ్డిచర్ల గంగాగిరి రాజు, స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ అండ్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, సింగంపల్లె శివయ్య స్వామితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం
## మార్కాపురం జిల్లా గడ్డ పై తొలిసారి

జాతీయ జెండా ఎగరేస్తున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు
వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 25)

మార్కాపురం జిల్లా గడ్డపైన తొలి గణతంత్ర దిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధమైంది. జిల్లా ఆవిర్భావం తర్వాత జరిగే మొట్టమొదటి జెండా పండుగను చిరస్మరణీయంగా చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్థానిక ఎస్వికెపి కళాశాల మైదానంలో జరిగే 77వ గణతంత్ర వేడుకల్లో దేశభక్తి భావం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరోసారి ఈ వేదిక సాక్షిగా ప్రజలకు తెలియజేసేలా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాలను కూడా ప్రదర్శించనున్నారు. విధుల నిర్వహణలో ప్రతిభ చూపిన 255 మందికి ఈ వేదిక సాక్షిగా ప్రశంసా పత్రాలను ప్రదానం చేస్తారు. ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ మార్కాపురం జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన నేపథ్యంలో అట్టహాసంగా ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రముఖులు ఈ వేడుకల్లో పాల్గొంటున్నట్లు ఆయన చెప్పారు. కన్నుల పండుగగా నిర్వహించే ఈ వేడుకను వీక్షించేందుకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.



# దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)




ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు కోరారు. సిఐటియు చీమకుర్తి మండల సమావేశం బి ఓబులేసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలు ప్రయోజనాల కోసం ప్రతి క్షణం పరితపించబోతున్నారు. దానిలో భాగంగా కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చారని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రవేటీకరణ చేస్తా ఉన్నారని, వ్యవసాయ కూలీలకి నష్టం చేసే విధంగా ఉపాధి హామీ చట్టాన్ని మార్పులు చేశారని, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా విద్యుత్ సవరణ బిల్లు, విత్తన బిల్లు తీసుకొచ్చారు. రెండో వైపు కార్పొరేట్ కంపెనీలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ ప్రజల సంపదను దోచిపెడతున్నారన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరుగుతున్న దేశ వ్యాప్త సమ్మెను ప్రతి ఉద్యోగ, కార్మికుడు, రైతులకు, కూలీలు సంఘటితంగా జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియూ జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు, మండల కన్వీనర్ సేలం ఆదినారాయణ, మండల నాయకులు టి శ్రీను, ఎన్ శ్రీను, కనకరాజు, అప్పలనాయుడు, పి ఏడుకొండలు, జె పిచ్చయ్య, శేఖర్‌రెడ్డి, డి వెంకటేశ్వర్లు, ఏలేష్, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# శ్రీగిరిలో భక్తిశ్రద్ధలతో ఆదిత్య హోమం



## సూర్యప్రభ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వెంకటేశ్వరస్వామి
## హనుమాన్ చాలీసా.. గోవింద నామాల గానంతో
## భక్తులను ఆకట్టుకున్న శ్రీగిరి బాల విహార్ విద్యార్థులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**
ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో రథసప్తమి. పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం ఆదిత్య హోమాన్ని వేద పండితులు అర్చక స్వాములు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. సూర్యప్రభ వాహనంపై శ్రీవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదిత్య హోమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పలువురు భక్తులు లోక బాంధవుడైన శ్రీ సూర్యనారాయణునికి పొంగలి నివేదన చేశారు. చిన్మయ మిషన్ తోడ్పాటుతో శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో శ్రీగిరి బాల విహార్ విద్యార్థులు శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో హనుమాన్ చాలీసాతో పాటు గోవింద నామాలను చక్కగా గానం చేసి భక్తులను ఆకట్టుకున్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండే సత్సంప్రదాయాలను సనాతన ధార్మిక విలువలను , ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఉత్తమ సంస్కారాలను మానవీయ విలువలను జీవన నైపుణ్యాలను అలవడ చేస్తున్న శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులను పలువురు అభినందించారు. ఆదిత్య హోమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు శ్రీగిరి దేవస్థానం నిర్వాహకులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీగిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి ,అర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారిలతో పాటు ఆలూరు జై శంకర్ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మాతృమూర్తి ఆలూరు సీతారామమ్మ స్మృత్యర్థం శనివారం సాయంత్రం నిర్వహించిన వకుళారాధన కార్యక్రమంలో ప్రముఖ ఉపన్యాసకులు విద్యావేత్త డాక్టర్ అద్దంకి శ్రీనివాస్ మాతృమూర్తి విశిష్టత పై చేసిన ప్రసంగం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.







## చెరువు గేట్ల మరమ్మతులు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

**(షణ్ముఖ వెలుగు, గోపవరం, జనవరి 25)**
నియోజకవర్గంలోని చెన్నంపల్లి చెరువును మాజీ ఎమ్మెల్యే విజయమ్మ అదివారం సందర్శించారు. బద్వేల్ పెద్ద చెరువు చిన్నతూము మరియు చెన్నంపల్లి చెరువు మధ్య ఉన్న రెండు



తూములు ప్రస్తుతం రిపేర్‌లో ఉండగా, ఇటీవల గేట్లు మూసుకుపోవడంతో ఆయకట్‌కు నీరు రాకుండా ఇబ్బందులు ఏర్పడినట్లు స్థానికులు తెలిపారు. ఈ సమస్యను గమనించిన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా గతంలో పొందిన అనుభవాన్ని ఉపయోగించి కాంట్రాక్టర్లు, సంబంధిత అధికారులతో స్వయంగా మాట్లాడి గేట్ల మరమ్మతులకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జరుగుతున్న రిపేర్ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, బొజ్జ రోశన్న, ఇరిగేషన్ అధికారులు కలిసి గేట్ల మరమ్మతులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఆయకట్టు రైతులకు త్వరలోనే నీటి సరఫరా పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్‌పి డాం చైర్మన్లు ఈగ వెంకట రమణారెడ్డి, సురేంద్ర, భూమిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రథ సప్తమి శుభ వేళ.. సూర్య వాహన సేవలో అన్నా



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 25)**
రథ సప్తమి పర్వదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు, వారి కుటుంబ సభ్యులు ఆదివారం మార్కాపురం శ్రీ చెన్న కేశవస్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. ప్రభాత వేళ నిర్వహించే సూర్య వాహన సేవలో పాల్గొని తమ ఆరాధ్య దైవం మొక్కు తీర్చున్నారు. సూర్యవాహన సేవలో అన్నారాంబాబు, సతీమణి దుర్గాకుమారి, తనయుడు కృష్ణ చైతన్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రను తిప్పి కొట్టండి

### సిపిఐ, ఎంఎల్ లిబరేషన్

### స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్




**(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 25)**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం ప్రభుత్వం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసే కుట్రను తిప్పి కొట్టాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, ఎంఎల్ లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్డీఏ ప్రభుత్వం తీరును స్థానిక భగత్ సింగ్ నగర్ పార్టీ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యుపిఎ ప్రభుత్వం పై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌళిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ – గ్యారంటీ ఫర్ రోజ్ అండ్ అజీవిక మిషన్ (విబిజిరాంజి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నది. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాలలో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతుంది. తద్వారా వారిని భూస్వాములపై ఆధారపడేలా చేయడం గర్హనీయం. యంజిఎస్ఆర్ఆజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే అన్నారు.ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుందని అన్నారు. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచుతారు. ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తారన్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. పార్లమెంటు సమావేశాలలో పార్లమెంట్ సభ్యులు పెద్ద ఎత్తున నిరసన గల మెప్పిన హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడం అప్రజస్వామికమని, కనీసం పార్లమెంట్ లో పార్లమెంట్ సభ్యులకు గౌరవం ఇవ్వకుండా రాష్ట్రపతి ఆమోదం తెలపటం చూస్తుంటే మోడీ ప్రభుత్వం రాష్ట్రపతిపై ఎంత ఒత్తిడి తెచ్చిందో అర్థమవుతుందని వారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పార్టీ జిల్లా పార్టీ పిలుపులో భాగంగా బద్వేలు నియోజక వర్గం లోని 7 మండలాల్లో నేటి నుండి (సోమవారం) గ్రామాలల్లో పర్యటించి ఉధికార్మికులను చేతన్యం చేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలపై పోరాటాలు రూపొందిస్తామని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జకరయ్య, అనిల్ ఏరియా కమిటీ సభ్యులు, కే బాబు , ఎం విజయరావు, జయరామరాజు, రామరాజు, చంద్రపాల్, మహబూబ్ బాషా, నారాయణ, భాష, శివరాం, చెన్నయ్య, సలీం, బన్నీ, పోలయ్య, దైవదానం, రమణ, నరసింహ, గుర్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సీవీకే నిలయం రీడింగ్ రూంలో అల్పాహారం పంపిణీ

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 25)**
మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథ సప్తమి సందర్భంగా ఎస్‌సీవీకే నిలయం సెక్రటరీ గుంటక సుబ్బారెడ్డి, ప్రెసిడెంట్ బాల సుబ్బారావు, కమిటీ ఆధ్వర్యంలో వెండి రథోత్సవం సందర్భంగా 5,000 మందికి అల్పాహారం పంపిణీ చేశారు.



## ఆగిన బస్సు...తప్పిన పెను ప్రమాదం...!

### అప్రమత్తమైన డ్రైవర్, సమయస్ఫూర్తిగా వ్యవహరించిన కండక్టర్
### బస్సులో 47 మంది ప్రయాణికులు
### అధికారులకు సమాచారం...
### ప్రత్యామ్నాయ ఏర్పాట్లు...



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 25)**
పొదిలి మండలం కాటూరివారిపాలెం – ఆగ్రహారం మధ్యలో ఒంగోలు నుండి మార్కాపురం వెళ్తున్న ఆర్టీసి పల్లెవెలుగు బస్సు డ్రైవర్ జి నాగేశ్వరరావు అనారోగ్యానికి గురై బస్సు స్టీరింగ్ కుడా తిప్పలేని స్థితికి గురి కావడంతో డ్రైవర్ వెంటనే బస్సును సైడ్ కు తీసి నిలిపివేశాడు. కండక్టర్ నారాయణమ్మ సమయస్ఫూర్తిగా వ్యవహరించి వెంటనే 108, అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు అప్రమత్తమై వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. డ్రైవర్ ను 108 సహయంతో పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాధమిక చికిత్స అందిస్తున్నారు. డ్రైవర్ అప్రమత్తతో ప్రయాణికులు పెద్ద ప్రమాదం నుండి బయటపడ్డామని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పొదిలి డిపో ఆర్టీసి అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్‌కు బస్సును తీసుకువచ్చి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో ప్రయాణికులు ఉపిరి పిల్చుకున్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి

### కలెక్టరేట్లో ప్రతిజ్ఞ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 25)**
ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ద్వారా దేశ భవిష్యత్తును నిర్ణయించొచ్చు. ఈ హక్కును 18 ఏళ్ల వయసు నిండిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకుంటే సమర్థులైన పాలకులను ఎన్నుకోవచ్చు. అందుకే ఎన్నికల సంఘం ఎప్పటికప్పుడు ఓటరు జాబితాల్లో మార్పులు, చేర్పులు చేస్తోంది. ప్రజలను చైతన్యపరుస్తోంది. ఓటు హక్కు సద్వినియోగంతోనే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని 'చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం కోసం ఓటు' అనే నినాదంతో ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తో కలసి ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్క యువత ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్య బద్ధంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు. స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నెల 25న మార్కాపురం పట్టణంలో నిర్వహించనున్న జాతీయ ఓటర్ల దినోత్సవంలో అంద పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో చిరంజీవి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రథసప్తమి సందర్భంగా సూర్యప్రభ వాహనం పై దర్శనం ఇచ్చిన వెంకటేశ్వరస్వామి









**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

ఒంగోలు నగరంలోని శివాలయం నందు రథసప్తమి సందర్భంగా వెంకటేశ్వరస్వామిని సూర్యప్రభ వాహనం పై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు పూజలు నిర్వహించారు. అనంతరం దేవుడు ఊరేగింపులో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ రావెళ్ల శివశంకర్, ఆలయ చైర్మన్‌లు తూము సుబ్బారావు, సురేష్ పాల్గొన్నారు. అలాగే నగరంలో పురవీధుల్లో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. అడుగడుగునా గోవిందా అంటూ నామస్మరణతో మార్మోగాయి. భక్తులు కొబ్బరికాయలు కొట్టి స్వామివారిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బండారు మదన్, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, పాలపర్తి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఓటును నిర్లక్ష్యం చేయడం తగదు ఒక్క ఓటు మన జీవితాలను మార్చుతోంది




**(షణ్ముఖ వెలుగు బద్వేల్ జనవరి 25)**

ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, దానిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో చంద్రమోహన్ పేర్కొన్నారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా బద్వేలు పట్టణంలో ఆర్డీవో చంద్రమోహన్ ఆధ్వర్యంలో అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి ర్యాలీ ప్రారంభమై బద్వేలు పట్టణం నాలుగు రోడ్ల కూడలి మీదుగా ఆర్టీసీ బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించారు. 16వ జాతీయ ఓటు దినోత్సవం థీమ్ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జడ్జీ పద్మశ్రీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం విధిగా నమోదు చేసుకోవాలన్నారు. యువత, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు నమోదు చేసుకోవాలన్నారు. దేశ ప్రజా స్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు ఒక వజ్రాయుధం లాంటిదన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా మంచి నాయకుడిని ఎన్నుకోవడం దేశ ప్రతిష్ట పెరగడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సీఐ లింగప్ప, తహశీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్ అందుకున్న కుక్కమూడి ప్రసాద్



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జనవరి 25)**

మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలం ముటుకూరు గ్రామానికి చెందిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ కుక్కమూడి ప్రసాద్ అలియాస్ (ప్రసాదరావు)కు మేరా భారత్ మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్-2026 వచ్చిందని ఆయన పత్రిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మార్కాపురం ప్రెస్ క్లబ్ నందు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ గాట్టేముక్కల చెన్నకేశవులు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి రిపబ్లిక్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి హైదరాబాద్ హైకోర్టు చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పివిపి అంజని కుమారి, కృష్ణాజిల్లా గుడివాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఈ రమణమ్మ, గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ గొట్టెముక్కల చెన్నకేశవులు చేతులు మీదుగా ఈ అవార్డు అందుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. అవార్డుతో పాటు మెమొంటో, సర్టిఫికెట్ అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాల నుండి సామాజిక కార్యకర్తగా, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా, పల్నాడు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్‌గా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజలకు ఉచితంగా నేను అందిస్తున్నా సేవలను గుర్తించి తనకు ఈ అవార్డు అందజేసినందుకు గొట్టిముక్కల చెన్నకేశవులకు, ఈ అంజని కుమారి, సిఐ రమణమ్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. భారత్ మేర మహాన్ ఎక్స్ క్లూజివ్ సర్వీస్ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని, సమాజంలో మరింత ఎక్కువ సేవలు అందించటానికి నాలో ఉత్సాహం కలిగించిందని, బాధ్యతను కూడ పెంచిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అడ్వాన్సుగా అందరికీ ఆయన రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సాహితి సమితి చైర్మన్ దళిత సాహితి వేత్త గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ నేలపూడి రామకృష్ణ కవి సుమారు 40 మంది అవార్డు గ్రహీతలు గుడివాడ ట్రాఫిక్ సిఐ రమణమ్మ, హై కోర్టు ఉద్యోగి అంజాని దేవీ, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.



# బెల్లంకొండలో జాతీయ ఓటర్ల దినోత్సవం



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 25)**

బెల్లంకొండ విద్యాసంస్థల ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల అధినేతలు డాక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, బెల్లంకొండ విజయలక్ష్మి ప్రసంగిస్తూ. పొదిలి (బెల్లంకొండ) కాలేజీలో 18 సంవత్సరం నిండిన అర్హత కలిగిన విద్యార్థులు ఓటర్లు గా పేరు నమోదు చేయించుకొవాలన్నారు. డబ్బు ఇతర ఎంలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కాపాడుతూ, మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిళ్లకు ప్రభావితం కాకుండా నిర్భయంగా, స్వేచ్ఛగా ఉపయోగించుకొని ఉత్తమ నాయకులను ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాదాలని కోరారు. విద్యార్థులతో నిజాయితీగా ఓటు హక్కును ఉపయోగించుకుంటామని దైవ సాక్షిగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ నారపుశెట్టి నాయుడు, బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, అధ్యాపకురాలు హమీద, పి స్వర్ణ ప్రియ, బి అర్చన, పఠాన్ అబ్దుల్లాఖాన్, ఎన్ దిబ్బారెడ్డి, జి భార్గవ నాయుడు, వి ఎం సుబ్బారావు, ఎస్‌కే రఫీ, డి శివప్రసాద రాజు, బిజేపి జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షుడు సయ్యద్ ఖాదర్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ఎంపీ మాగుంట



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 25)**

1947 ఆగస్టు నుండి మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య ఫలాలు బాపూజీ నాయకత్వంలో అనేక మంది దేశ నాయకులు, ప్రజలు 1857 నుండి బ్రిటీష్ పాలనపై జరిపిన సుదీర్ఘ పోరాటాలు, త్యాగాల ఫలితమే. అందరికి సమాన హక్కులు అవకాశాలతో తయారు చేసిన మన రాజ్యాంగ ప్రతిని 1950 జనవరి 26న ఆమోదించడం జరిగింది. ఆ రోజునే మనం రిపబ్లిక్, గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ఎంపీ అన్నారు. ఆ మహోద్యమకారులకు నివాళులు అర్పించి, ఏల్లవేళలా మన దేశాన్ని కాపాడుతున్న సైనికులను అభినందిస్తూ, నేడు 77వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రకాశం, మార్కాపురం జిల్లాల ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# తప్పిపోయిన పాపను తల్లిదండ్రులకు అప్పగించిన మార్కాపురం సీఐ సుబ్బారావు

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 25)**

రథసప్తమి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని స్థానిక చెన్నకేశవస్వామి గుడి సమీపంలో ఆదివారం నాడు ఎనిమిదేళ్ల వయస్సు గల పసుపులేటి నేలవేణి తప్పిపోయింది. ఈ నేపథ్యంలో సమాచారం అందిన వెంటనే స్థానిక పోలీసులు పాపను విచారించి పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చి వారి తల్లిదండ్రులకు మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ సర్కిల్ పి. సుబ్బారావు ఆధ్వర్యంలో పాపను అప్పగించారు. వీరిది మార్కాపురం పట్టణంలోని కంభం రోడ్డులో గల శివాజీ నగర్ ఫస్ట్ లైన్ వెంకటేశ్వర స్వామి గుడి ముందు వీరి నివాసం, పసుపులేటి శ్రీనివాసులు కుమార్తెగా పాపను గుర్తించి, అప్పగించడంతో ఊపిరి పీల్చుకున్నారు.

